SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్‌తో వ్యంగ్య చిత్రాలతో తాజా సినీ వార్తలతో వెలువడుతున్నది
తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

304077

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం శనివారం విజయవాడ సంచిక 27-6-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 85 6 పుటలు వెల 16 పైసలు రోజువారీ కాపీ 2 పైసలు మొత్తం 18 పైసలు

రాష్ట్రంలో కీలక పథకాలకు నిధుల తగ్గింపు: అసెంబ్లీలో తీవ్ర విమర్శ

కేంద్ర సహాయం సంపాదనకు గట్టి కృషి జరగాలని పలువురు సభ్యుల సూచన

72-73 బడ్జెట్‌పై చర్చ ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు జూన్ 26:

ఆంధ్రప్రదేశ్‌లో నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకు కేటాయింపులలో కోత విధించినందుకు పలువురు కాంగ్రెస్, ప్రతిపక్షసభ్యులు నేటి ఉదయం రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొంటూ ఆందోళన వెలిబుచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలుజరపడానికి ఉద్దేశించిన పథకాలను కేంద్రంనుండి వనరులు రాబట్టడానికి కృషి చెయ్యాలని పలువురు కోరారు. చక్కెర కర్మాగారాలు జాతీయం చెయ్యాలని శాసనసభా కాంగ్రెస్‌పక్షం కార్యదర్శి శ్రీ మజ్జి తులసీదాస్, శ్రీ అక్కినేని భాస్కరరావు (కాం) సూచించగా, శాసనమండలిని, గవర్నర్ పదవిని రద్దుచేయాలని కమ్యూనిస్టువర్గం నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ సూచించారు.

నీటిపారుదల విద్యుచ్ఛక్తి పథకాలవంటి కీలకమైన కార్యక్రమాల అమలుకు నిధులను తగ్గించడంవల్ల ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిపట్ల ప్రభుత్వానికి చొరవ దూరదృష్టి లోపించినట్లు విదితమవుతున్నదని, కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ పేర్కొన్నారు.

1972—73 సంవత్సరానికి ఆర్థిక మంత్రి 23 వ తేదీన ప్రతిపాదించిన బడ్జెట్‌పై శాసనసభలో చర్చను శ్రీ కృష్ణ ప్రారంభించారు. ఈ బడ్జెట్ ఎవరికీ తృప్తిని కలిగించలేదని, ఆర్థిక మంత్రి కేవలం ఒక దండకాన్ని వల్లించారని ఆయన విమర్శించారు.

ఉపసభాపతి శ్రీ చవిటి జగన్నాథరావు అధ్యక్షస్థానంలో వున్నారు.

ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే వాగుడ్డుపనగర్, వంశధార ప్రాజెక్టుల పై వ్యయాన్ని తగ్గించడం శోచనీయమని, వాటి విరుగుడు చేయించడంలేదు ఈ ఇదాలికిబదులుగా గవర్నర్ పదవిని శాసనమండలిని రద్దుచెయ్యాలని శ్రీ కృష్ణ సూచించారు.

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపాటి నిరోధం గురించి ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో ఏమీ పేర్కొనలేదని ధరల పెరుగుదలను అరికట్టడానికి చర్యలు తీసుకోకపోతే వచ్చే ఏప్రిల్‌లో మంత్రి మండలి రాజీనామా యిచ్చేటట్లు ఆందోళన జరుగుతుందని శ్రీ కృష్ణ హెచ్చరించారు.

ఆర్థికమంత్రి ప్రతిపాదించిన పథకాలు అమలు చెయ్యడానికి అవసరమైన వనరులు ప్రభుత్వం వద్ద లేవని శ్రీకృష్ణ పేర్కొన్నారు. ఆయన యింకా యిలా అన్నారు: "పాంథిక న్యాయం సమకూర్చడానికే ఆశయం మంచిదే. అయితే తన వద్ద వున్న వనరులు ఏమిటో చెప్పవలసిన ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వ నమ్మకపు విధానాలలో మార్పులు రాకపోతే పాంథిక న్యాయం ప్రతిపాదికగా క్రమానుగత అభివృద్ధి సాధించడం దుర్లభం సామాన్య ప్రజలపై పన్నుల భారంమోపి సంపన్నులను బాగు చేస్తున్నారు.

"నీటిపారుదల విద్యుత్ పథకాల కేటాయింపులో కోత పెడుతున్నారంటే ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రభుత్వానికి లేనట్లు దోరతకమవుతోంది. మురుగు పారుదల పెన్నులు దుర్వ్యయంగా రైతులను పిండి పనులు చేస్తున్నారు. పెద్ద భూస్వాములను ఏమీ చెయ్యలేక పోతున్నారు. పనులను సమకూర్చుకోవడంలో గారడీ పద్ధతులు విడనాడాలి.

"నున ప్రణాళిక అమలుకు కేంద్రసహాయం కోసం ఆశపెట్టుకోవడం పొరపాటు. కేంద్రంనుండి రావలసిన గ్రాంట్లు రాబట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదా?

"కేంద్రంనుండి ప్రభుత్వరంగం పరిశ్రమలు తెచ్చుకోవడం చేతకాదు. స్వంతంగా స్థాపించుకునే శక్తి రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. పారిశ్రామికాభివృద్ధి జరిగితేగాని ఉపాధి పౌకర్యాలు పెరగవు.

"హైదరాబాద్‌లో స్కూటర్ల కర్మాగారం నిర్మాణానికి కేంద్రం లైసెన్సులు ఇచ్చినా యింతవరకు కర్మాగార స్థాపన కార్యక్రమం ప్రారంభం కాలేదు. ఈ లోగా ఉత్తరాదిన స్కూటర్ల కర్మాగారం స్థాపనకు ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. విశాఖపట్నం కర్మాగారం స్థాపనలో విపరీతమైన జాప్యం జరుగుతున్నది. లక్షపెట్టి శ్రామికులకు నుండి వస్తువుల దిగుమతికి అన్నీ ఆటంకాలే కనిపిస్తున్నాయి.

ఆహార ధాన్యాల ధరల పెరుగుదలను గురించి ప్రస్తావించి శ్రీ శ్రీకృష్ణ యిలా అన్నారు. బియ్యం కిలో రూపాయిన్నరవరకు విక్రయించబడుతున్నాయి. రాష్ట్రంలో 11 లక్షల టన్నుల బియ్యం సేకరణకు వీలు వుంటుందని, లోగడ ప్రభుత్వం నియమించిన ఒక సంఘం సిఫార్సు చేసింది. ఆ సంఘం సిఫార్సులను ఎందుకు అమలు చెయ్యడం లేదు. ఆహారధాన్యాల ధరలు ఈ విధంగా పెరిగితే ఈ ప్రభుత్వం రాజీనామా చేసేట్లు వచ్చే రెండేళ్ళలో ప్రజా ఉద్యమం సాగుతుంది.

అవినీతి ప్రబలి పోయింది. గజానికొక గాంధారి కొడుకు, ఒక పానకాలరాయుడు, తయారై ప్రజాధనాన్ని దిగమింగుతున్నారు.

రైతులకు సబ్సిడీ క్రింద కేంద్ర ప్రభుత్వం యిచ్చిన 81 లక్షల రూపాయలు ఏ విధంగా పంపిణీ జరిగిందో దర్యాప్తు చేయించాలి. అలాగే క్షామ నివారణ క్రింద గ్రామీణ పథకాలు చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం యిచ్చిన 21 లక్షల రూపాయలు కూడా దిగమింగి నేశారు.

ధవళేశ్వరం వద్ద గోదావరి బరాజి నిర్మాణం నిధులలో 30 లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగిన సంఘటనపై దర్యాప్తు చేయించాలి.

బంగ్లాదేశ్ సహాయం కోసం పెంచిన నిధులవన్నీ, సర్చార్జిని ఉపసంహరించాలి. రాష్ట్ర ప్రగతికి తీసుకోవలసిన చర్యలు సూచించేందుకు ఆర్థిక శాస్త్రవేత్తలు, పారిశ్రామిక వేత్తలతో ఒక సదస్సు ఏర్పాటు చెయ్యాలి అని శ్రీ శ్రీకృష్ణ సూచించారు.

(శ్రీ పెద్దిరి శ్రీరామమూర్తి (ఇండి) మాట్లాడుతూ. సంతరాల ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమవుతుందనడానికి ఆధారాలు తెలిపారు.

(మిగతా 3 వ పేజీలో)

భారత నాయకుల తుది సమాలోచనలు

న్యూఢిల్లీ, జూన్ 26: కేంద్రమంత్రివర్గం నేటి ఉదయం ఇక్కడ సమావేశమై సిమ్లాలో పాక్ అధ్యక్షుడు భుట్టోతో జరిగే శిఖరాగ్ర చర్చలలో భారత ప్రభుత్వం అనుసరించదగిన వైఖరిని గురించి అరగంటసేపు చర్చలు జరిపింది.

భారత్—పాక్‌ల మధ్య దౌత్యసంబంధాల పునరుద్ధరణ సమస్య ఈ సమావేశంలో పరిశీలనకు వచ్చినట్టు చెప్పబడుతున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సిమ్లా వెళ్లడానికిగాను రేపు ఉదయం చండీఘర్ వెడుతున్నారు. శ్రీయుతులు జగ్జీవన్‌రాం, శ్రీ చవాన్, శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహ్మద్‌లు ఎల్లుండి వెడతారు. ఈ సంఘంలో మరొక సభ్యులు శ్రీ స్వరణ్‌సింగ్ చండీఘర్‌లో శ్రీ భుట్టోకు స్వాగతం చెప్పి, సిమ్లాకు తీసుకు వస్తారు.

భారత్ పాక్ అధినాయక చర్చల సందర్భంలో రాజకీయ వ్యవహారాల ఉపసంఘ సభ్యులందరూ సిమ్లాలో ఉంటారు. అవసరమైనప్పుడు ప్రధాని వీరితో సమాలోచనలు జరపడానికి అందుబాటులో ఉంటారు.

భుట్టో లాహోర్ రాక

లాహోర్, జూన్ 26 : పాక్ అధ్యక్షుడు భుట్టో కరాచీనుంచి నేటిక్కడకు వచ్చారు. ఈయన ఇక్కడ రెండు రోజులు ఉంటారు. బుధవారం మధ్యాహ్నం చండీఘర్ వెళ్లి అక్కడనుంచి సిమ్లా వెడతారు.

బెంగుళూరు, జూన్ 26 : శ్రీ బి. కదం, కొత్తకాంగ్రెసు ప్రతినిధి మైసూర శాసనసభ ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

23 వ తేదీన ఆర్థికమంత్రి శ్రీ భగవంతరావు శాసనసభలో 72—73 సంవత్సరం బడ్జెట్‌ను ప్రతిపాదించినప్పటి చిత్రం.

చెరకు ధర అమలుకు ప్రభుత్వం అశక్తత

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన: చెక్కెర ఫ్యాక్టరీల జాతీయం తేలికైనపని కాదని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26: ప్రభుత్వం నిర్ణయించిన చెరకు ధరను ప్రైవేటు పంచదార కర్మాగారాలు రైతులకు చెల్లించకుండా వున్నందుకు రాష్ట్ర శాసనసభలో నేడు అన్ని పక్షాలకు చెందిన పలువురు సభ్యులు అందోళన వ్యక్తం చేశారు.

ప్రశ్నోత్తరాల సమయంలో సభలో శ్రీ ఏ. హనుమంతరావు (ఇండి) వేసిన ప్రశ్నపై ఈ వ్యవహారం ఉత్పన్నం అయినప్పుడు సభ్యుల ఉపప్రశ్నల పరంపరకు జవాబిస్తూ ఈ కర్మాగారాల చేత ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయించడానికి పంచదార పరిశ్రమను జాతీయంచేయడంతో సహా అన్ని రకాల మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తున్నదని హోమిగా యిచ్చినప్పటికీ సభ్యులు సంతృప్తిపడలేదు.

సభ్యుల ప్రశ్నలు యింకా కొనసాగుతుండగా, అధ్యక్ష స్థానంలో వున్న సభాపతి శ్రీ పీడతలరంగారెడ్డి ఈ వ్యవహారంపై తాము ఒకటి రెండు గంటల సేపు సభలో చర్చకు అవకాశమివ్వగలమని అప్పుడు సభ్యులు విపరంగా మాట్లాడవచ్చని సూచించారు.

అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ వరసింహారావు ఒక ప్రశ్నకు జవాబిస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని నిజాం చెక్కెర కర్మాగారం అమలు చేస్తున్నదని గాని ప్రైవేటుపంచదార కర్మాగారాల చేత అమలు చేయించే అధికారం ప్రభుత్వానికి లేదని చెప్పారు. అయితే ఒక అంగీకారయోగ్యమైన ఒప్పందం కుదర్చడానికి జరిపిన సమావేశాలకు ప్రైవేటు కర్మాగారాల ప్రతినిధులు మొదట్లో వచ్చినా ప్రభుత్వం తాను చేసిన చెరకు ధర నిర్ణయం వీళ్లనైనా వరే అమలు చెయ్యాలన్న పట్టుదలతో వున్నదన్న విషయాన్ని గ్రహించిన తర్వాత సమావేశాలకు రాలేదని ఆయన అన్నారు.

ఇలా ఏదో విధంగా వారు తప్పించుకుంటూ వున్నప్పుడు ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఏ విధంగా అమలు చేయించవలసినట్లని శ్రీ వంకా సత్యనారాయణ (కమ్యూ) ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్‌లో చెరకు పరిశ్రమను జాతీయం చెయ్యడం వలన ఈ సమస్య తీరుతుందేమోనని శ్రీ వంకా సత్యనారాయణ అన్నారు.

ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, యిదివరకటి ప్రభుత్వానికి అధికారాలు లేవని వ్యవహారంకి సంబంధించిన సమస్య అని, అందువలన ప్రైవేటు కర్మాగారాల వారు ప్రభుత్వం చెప్పేదంతా వినక పోతే అది దోషమని అనజాలమని అన్నారు. అయితే అప్రభుత్వం అదుపులో లేదని అనడానికికూడా ఆస్కారం లేదని, కానీ ఈ ఒక్క విషయంలో మాత్రం ప్రభుత్వం ఏమీ చెయ్యలేకున్నదనీ ఈ ఒక్క విషయంపై జాతీయంచెయ్యడం అన్నది సమంజసంగా వుండదనీ జాతీయం చెయ్యాలంటే అందుకు మరెన్నో విషయాలు పరిశీలించవలసి వుంటుందని శ్రీ వరసింహారావు వివరించారు.

శ్రీ అక్కినేని భాస్కరరావు (కాం) ప్రభుత్వ నిర్ణయం అమలు చేయించలేకపోతే జాతీయం చెయ్యలేరు. ఇక ఈ కర్మాగారాలను ఏ పద్ధతిలో అదుపులోకి తేగలరు? ఎప్పుడూ అమలులోకి రాలేని తంతువులవలన రైతులకు కలిగించే లాభం ఏమిటి? ప్రభుత్వం తీవ్రంగా ఈ వ్యవహారం గురించి ఆలోచించాలి.

ముఖ్యమంత్రి ప్రభుత్వానికి అధికారాలు లేనపుడు ఆ పరిస్థితిని ఎలా అధిగమించాలో బహిరంగంగా చర్చించమని, లాభం లేదన్నారు. "ఈ పరిశ్రమను జాతీయం చెయ్యడంతో సహా అన్ని రకాల మార్గాలను గురించి ఆలోచిస్తాము" అని శ్రీ వరసింహారావు తెలిపారు.

రాష్ట్రంలో వున్న పది ప్రైవేటుకర్మాగారాలలో నాలుగు కర్మాగారాల వారు రైతుకు తక్కువ ధర చెల్లించి కోట్లాది రూపాయల లాభాలు ఈ ఏడాది ఆర్జించాలి, అందువలన రైతులు ఏ మాత్రం లాభపడలేదని శ్రీ ఎం. నారాయణరెడ్డి (కాం) అన్నారు.

ముఖ్యమంత్రి: అధ్యక్షా, సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ సమస్య పరిష్కారం అవుతుందని నేను ఆశకొనడం లేదు. పరిష్కారానికి సభ్యులు చేసే సూచనలు సూచనలయినా నేను అభ్యర్థిస్తాను. కాని యిప్పుడు సమయం కాదు.

అయితే తాము విడిగా ఒక గంట గానీ రెండు గంటలు గానీ చర్చకు అవకాశమిస్తామని సభాపతి శ్రీ రంగారెడ్డి చెప్పారు.

—:o:—

గ్వాటిమాల ఉపాధ్యక్షుని హత్య

గ్వాటిమాలా సిటీ, జూన్ 26: గ్వాటిమాల ప్రథమ ఉపాధ్యక్షుడైన శ్రీ ఒలివెరో కాస్టానెడాపైమా నిన్న రాత్రి ఇక్కడ ఒక హోటల్‌లో హత్య చేశారు.

తయన ఈ హోటల్‌లో భోజనం చేస్తున్న సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి కత్తి పోట్లకు గురి చేసి చంపారు. అధికార పక్షమైన జాతీయ విమోచనోద్యమానికి శ్రీ కాస్టానెడా వాయకుడు.

పాక్ సైనిక బలాల తగ్గింపు ఇప్పట్లో సాధ్యంకాదట

—శ్రీ భుట్టో ప్రకటన

కరాచి జూన్ 26: సిమ్లా అధినాయక చర్చలలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో తాను ఏ ఒప్పందానికి వచ్చినా తటస్థితంగా సూత్రం చాలాకాలం వరకు పాకిస్తాన్ తన సాయుధబలగాలను తగ్గించకొనగలదని సూత్రభావి చ వీలులేదని పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

శ్రీ భుట్టో ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇలా అన్నారు. "నేను జూదం ఆడలేను. పాకిస్తాన్ భద్రతకు నేను బాధ్యుడను. అందువల్ల నివాదాలు పరిష్కారమైనా భారత్ నిజమైన శాంతిని కాంక్షించేవరకు పాకిస్తాన్ సాయుధదళాలను ప్రస్తుతస్థాయిలో కొనసాగించడం జరుగుతుంది"

భారత ఎప్పుడు దురాక్రమణదారునిగానే వున్నదని, అందువల పాకిస్తాన్ రక్షణశక్తిని తాను తగ్గించజాలనని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌తో నిర్యుద్ధ సంధికి భారత్ ప్రయత్నిస్తున్నదని గత శనివారంనాడు న్యూఢిల్లీలో శ్రీమతి గాంధి చెప్పారు.

స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఉపఖండంలో సమస్యలను గురించి అధినాయక సభలో తాము చర్చించగలమని శ్రీ భుట్టో అన్నారు.

సేశంలో రాజకీయంగా విభేదాలు వున్నప్పటికీ మొత్తం దేశం అభివృద్ధి, శుభకాంక్షలతో తాను అధినాయక సభకు వెడుతున్నానని అరమరికలు లేని మనస్సుతో తాను శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుంటానని ఆయన అన్నారు.

అధినాయక చర్చలలో బంగ్లాదేశ్ సమస్యను తాను ప్రస్తావించబోనని ఆయన అన్నారు. అయితే గత డిసెంబర్ యుద్ధంలో పట్టుబడిన పాకిస్తాన్ యుద్ధ ఖయిదీలను గురించి తాము చర్చించగలమనీ ఆయన అన్నారు. ఖయిదీల సమస్యతో బంగ్లాదేశ్ నాయకులకు ఎలాంటి సంబంధం లేదనీ ఆయన పేర్కొంటూ ఈ విషయం బంగ్లాదేశ్ నాయకులతో సంప్రతించాలన్న భారత్ వైఖరి సరి అయినది కాదన్నారు. విచారణకోసం యుద్ధ ఖయిదీలను బంగ్లాదేశ్‌కు భారత్ అప్పగించవలసిన అవసరం కూడా ఆయన అన్నారు.

శ్రీమతి గాంధీతో తన చర్చలు నాలుగు లేక అయిదురోజులు జరుగుతాయనీ, అయితే చర్చలు జరిగే పద్ధతి తన పర్యటనకాలం ఆధారపడి వుంటుందని శ్రీ భుట్టో చెప్పారు.

మవులికమైన సమస్యలపై నిర్ణయం తీసుకొనేముందు తాను జాతీయ అసెంబ్లీ ఆమో

(మిగతా 4 వ పేజీలో)

సాగర్. శ్రీశైలంలో తొలగించే సిబ్బందికి మళ్లీ ఉద్యోగాలు

ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నదని శాసనమండలిలో మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26 : నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ పొద్దుటూరి సరసారెడ్డి, శ్రీ కె. లోకయ్య సానధాన తీర్మానంపై శాసనమండలిలో మాట్లాడుతూ, నాగార్జునసాగర్ శ్రీశైలం ప్రాజెక్టులలో ద్రవ్యాభావంవల్ల తొలగించే సిబ్బందికి మళ్లీ ఉద్యోగాలు కల్పించడానికి చర్యలన్నీ తీసుకుంటున్నామని చెప్పారు.

మంత్రి మాట్లాడుతూ వచ్చే రెండేళ్లకు సిబ్బందిని తగ్గించకుండా వుండడానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అయిదున్నర కోట్ల రూపాయలు అదనంగా సహాయపడవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరామన్నారు.

ఈ సంవత్సరం ద్రవ్యాభావం వల్ల 750 మంది ఇంజనీర్లను, 600 మంది గుమాస్తాలను, వెయ్యి మంది వర్కర్లను తగ్గించవలసి వస్తోందని అన్నారు. ఈ సిబ్బందికి పని కల్పించడానికి కేంద్రప్రభుత్వ సహాయం కోసం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయన్నారు. వారి సమాధానం ఇంకా అందలేదని చెప్పారు.

కేంద్రప్రభుత్వం సహాయం చేస్తే నాగార్జునసాగర్ ఎడమకాల్వ క్రింద ఒక సర్కిల్, నాలుగు డివిజనులు, కుడికాల్వ క్రింద మూడు డివిజనులు తీసివేయకుండా వుంచవచ్చునని మంత్రి అన్నారు. అట్లా కాకుండా ఇతర శాఖలలో వారిని తీసుకునే కార్యక్రమం కూడా పరిశీలనలో ఉన్నదని ఆయన తెలిపారు.

అగ్ని ప్రమాదాల ఫలితం:

60 మంది మృతి: 400 పశువులు 25 వేల గృహాలు దగ్ధం

మొత్తం నష్టం రు. 4 కోట్లుగా అంచనా: శాసనమండలిలో ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 26 : రాష్ట్రంలో ఈ ఏడాది మేనెల అగ్ని ప్రమాదాలవల్ల 64 మంది మరణించారని, 400 పశువులు ప్రాణాలు కోల్పోయాయని, 25 వేల గృహాలు దగ్ధమైనాయని, మొత్తం నష్టం నాలుగుకోట్ల రూపాయిల వరకు ఉందని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు శాసన మండలిలో తెలియజేశారు.

జిల్లా కలెక్టర్లు తక్షణ సహాయానికి, గృహాల పునర్నిర్మాణానికి తగు సహాయం చేస్తున్నారన్నారు. ఆప్పులు, విరాళాలు ఇవ్వబడినవన్నారు. ప్రభుత్వ సిబ్బంది అగ్ని ప్రమాదంలో దెబ్బతిని ఉంటే మూడు నెలల జీతం మించకుండా అప్పులు ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని, చేతనివారికి వారిపనిమీద పోయినప్పుడు మరల వృత్తి ప్రారంభించుకొనడానికి రు 500ల దాకా అప్పులు ఇవ్వడానికి ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని ముఖ్యమంత్రి అన్నారు.

అగ్నిమాపక దళాల అభివృద్ధికి, యంత్రాల సంఖ్య పెంచడానికి ఒక పథకం తయారు అవుతున్నదని ముఖ్యమంత్రి వివరించారు. పట్టణాభివృద్ధి డైరెక్టర్, పట్టణాలలో అగ్ని ప్రమాదాలు అతీతంగా ఉండే పరికరాలతో ఇళ్ళు కట్టే పథకం తయారు చేస్తున్నారన్నారు. మురికివాడలలో ఉండేవారికి అంతస్తుల భవనాల నిర్మాణంచేసే ప్రత్యేకపథకం తయారులో ఉన్నదన్నారు. అగ్ని బీమా పథకం కూడా పరిశీలనలో ఉన్నదన్నారు. నిన్నుశాతుల గిరిజనుల గృహ నిర్మాణ సమాఖ్యవారు గృహాల నిమిత్తం ఇచ్చే సహాయంలో అగ్నిబాధితులను ముందు దృష్టిలో ఉంచుకోమని చెప్పి ఉన్నామన్నారు.

శాసన మండలి నేటి ఉదయం చర్చతర్వాత రేపు సాయంత్రం 10 గంటలకు వాయిదాపడింది.

సాంఘిక సంక్షేమమంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు శాసన మండలిలో అగ్ని ప్రమాదాల గూర్చిన చర్చకు సమాధానమిస్తూ అగ్ని ప్రమాదాల నివారణకు 15 సంవత్సరాల గ్రామ నిర్మాణ పథకం ఒకటి ప్రభుత్వం అమలు చేస్తుందని అగ్నిబాధితులకు వెంటనే జరుగు వలసిన సహాయం విషయంలో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని చెప్పారు.

రాజకీయ స్పర్థవల్ల అగ్ని ప్రమాదాలు వచ్చాయనేటువంటి ఆరోపణను ఆయన ఖండించారు. ఉపాధ్యక్షులు శ్రీ ముక్తేశ్ షా అధ్యక్ష స్థానంలో ఉన్నారు.

చర్చ వివరాలు

శ్రీ జాఫాడి యజ్ఞనారాయణ (జ.సం) చర్చను ప్రారంభిస్తూ, అగ్ని ప్రమాదాల నివారణకు పేదల గృహ నిర్మాణానికి ప్రభుత్వం దూరదృష్టితో ఒక పథకాన్ని అమలు చేయాలని కోరారు. గుంటూరులో నగర మధ్యలో ఉన్న ఆరు ఎకరాల తోటలో పేదలకు గృహాలు నిర్మించాలన్నారు.

శ్రీ చింతమనేని భావయ్యచౌదరి (కాం) అగ్నిమాపక దళం సిబ్బందికి జీతాలు పెంచ

(మిగతా 3 వ పేజీలో)

హైదరాబాద్ రేస్‌క్లబ్ వ్యవహారాలు: శాసనసభలో ప్రతిపక్షాల విమర్శలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26 : హైదరాబాద్ రేస్‌క్లబ్ ఆంధ్రప్రదేశ్ రైడింగ్ క్లబ్‌వారు ప్రభుత్వానికి పందెముల పన్నుక్రింద 1970లో చెల్లించవలసిన పన్నెండు లక్షల రూపాయల మొత్తాన్ని ప్రభుత్వం తన నుంచి వారికి ఋణంగా నూర్చి వేయడం లోని అవుచిత్యాన్ని గూర్చి నేడు శాసన సభలో పలువురు సభ్యులు ప్రశ్నిస్తూ నిశితంగా విమర్శించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఇందుగురించి శ్రీ ఎ. శ్రీరాములు ఇండిపెండెంట్ వేసిన ప్రశ్నపై ప్రతిపక్ష సభ్యులు పేద రైతుల నుంచి పీడించి పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం, జూదం వంటి దుర్వ్యసనాల విషయంలో ఇంత ఉదారంగా వ్యవహరించడం ఏ మాత్రం సహేతుకంగా లేదని ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈనిధంగా ఈ ఒక్క సందర్భంలోనే జరిగిందనీ, ఇటువంటి పని ముందు, ముందు జరుగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

అయితే యీ సందర్భంలో ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన సమర్థిస్తూ గుర్రపు పందెములను నిషేధించవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావించిందని చెప్పారు.

సికింద్రాబాద్‌లోవున్న రేస్‌క్లబ్‌ను హైదరాబాద్‌కు మార్చినప్పుడు అక్కడ అన్ని సదుపాయములు మళ్ళీ మొదటి నుంచి సమకూర్చుకోవాలి గనుక ప్రభుత్వం ఋణం యివ్వడం కంటే, వారు కట్టవలసిన పన్నును ఋణంగా మార్చితే, దానితో వారు కొన్ని పాక్షాలు పిర్యర్తుకోగలరని, ప్రభుత్వం అవిధంగా చేసిందని ఆయన చెప్పారు.

1970 నుంచి ఇప్పటికి అప్పుడే రెండు సార్లు సాలుసరి వాయిదాలలో ఋణం కొంత చెల్లించి వుండవలసిందనీ, అవిధంగా వారు ప్రభుత్వానికి తిరిగి డబ్బు చెల్లించారా అని శ్రీ వంకా సత్యనారాయణ కమ్యూనిస్టు అడిగారు.

ముఖ్యమంత్రి తన చేతిలో వున్న పైలును తిరగవేస్తూ ఇలా అన్నారు:

చరిత్ర చూస్తుంటే వారు ప్రతి సంవత్సరం వీరో ఒక సహాయం కోసం ప్రభుత్వాన్ని అర్థయిస్తున్నట్లు వున్నది. కొన్నిటిని ఒప్పుకోవడం జరుగు లోంది. కొన్నిటిని త్రోసివేయడం జరుగు లోంది. ఋణంగా మార్చబడిన రు. 12 లక్షలు తిరిగి ప్రభుత్వానికి జరుగవిన్నము.

మూడుదఫాలుగా చెల్లించాలని అన్నాము. వారు కట్టాలో, లేదో నా దగ్గర సమాచారం లేదు. కట్టివున్నట్లయితే కట్టారని పైలులో వ్రాసివారేమో.

శ్రీ ఎమ్. వెంకటస్వామి (కాం): జూదం దుర్వ్యసనం గనుక గుర్రపు పందెములను నిషేధించాలని కోరారు.

ముఖ్యమంత్రి : ఇది మనం ఒకరం అనుకుంటే అయ్యేది కాదు. ఇతర రాష్ట్రాలలో కూడా జరగాలి.

శ్రీ సి. వి. కె. రావు ఇండి : ఈ ఒక్క క్లబ్ విషయంలోనే ప్రభుత్వం ఇంతటి ప్రత్యేకమైన ప్రేమ ఎందుకు చూపించింది.

ముఖ్యమంత్రి : అట్టి క్లబ్‌లకు అంటే లాభంలేదు గనుక అయినా ఇకముందు ఇలా జరుగవిన్నము.

గమనిక

28వ తేదీ ఆంధ్రపత్రిక 10 వ తరగతి (ఎస్ ఎస్.సి.) పరీక్షా ఫలితాల అనుబంధము సహా 16 పుటలతో వెలువడుతుంది. వెల 0-25 పైసలు. ఏజెంట్లు, పాఠకులు గమనించ ప్రార్థన.

మేనేజర్,
ఆంధ్రపత్రిక.

తాడేపల్లి గ్రామ పంచాయతి

(గుంటూరు జిల్లా)

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా తాడేపల్లి గ్రామ పంచాయతి తాలూకు దిగువ పనులు చేయుటకుగాను 3—6—1972 తేది సాయంత్రం 3 గంటల లోపల పంచాయితి రిజిష్టర్డ్ తపాలాద్వారా దాఖలు చేసిన సీల్డ్ టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే స్వీకరించబడును. రాబడిన టెండర్లు అదే రోజు సాయంత్రం 3 గంటలకు టెండర్ దాతల సమక్షమున సా: 3—30 గంటలకు తెరువబడును. షరతులు, యితర వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొన వచ్చును.

క్రమసం.	పని పేరు	ఎస్టిమేటు విలువ	చెల్లించవలసిన ధరావత్తు
1.	డాలాసు నగరులో రచ్చబండ నిర్మించుట.	రు. 1200/—	రు. 60/—
2.	జి. వెంకటస్వామిరెడ్డి యింటి నుండి ఎస్.రాను రెడ్డి యింటి వరకు సిక్కా డ్రయిను నిర్మించుట.	రు. 3700/—	రు. 185/—
3.	ఆవినిగడ్డ నారాయణస్వామి సందులో సిక్కా డ్రయిను నిర్మించుట.	రు. 1200/—	రు. 60/—
4.	డాలాసునగరు మెటలు రోడ్డు రిపేరు.	రు. 1000/—	రు. 50/—
5.	బ్రహ్మానందపురంలో భావి రిపేరు	రు. 1400/—	రు. 70/—

(సం.) యస్. మహమ్మద్‌అలి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

గుంటూరు మునిసిపాలిటి — ఇంజినీరింగ్ సెక్షన్

షిర్ట్ టైమ్ టెండరు నోటీసు

E. T. No 6/72-73 Dt. 24—6—72

ఈ క్రింద తెలిపిన పనులకు నిర్ణీత ఫారములో సీలుచేసిన టెండర్లను కమీషనరు గారు 5—7—72 సా: 3—15 గంటల వరకు స్వీకరించెదరు. టెండరు షెడ్యూళ్ళు ఇరీదును 4—7—72 మ. 12 గంటల లోపు చెల్లించి మునిసిపల్ ఇంజినీరు వారి నుండి టెండరు ఫారములను 4—7—72 మ. 12 గంటల వరకు పొందవచ్చును.

పనికి ఎదురుగా తెలిపిన ధరావత్తు మొత్తమును మునిసిపల్ ఖజానాలో 5—7—72 సా: 3 గంటలలోపు చెల్లించవలెను. లేదా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో దేని మీదనైనా, కమీషనరు, గుంటూరు మునిసిపాలిటి క్రాస్ చేసిన, డిమాండు డ్రాఫ్టును 5—7—72 సా: 3 గంటల లోపు తీసుకొని టెండరుకు జతపర్చి పంపవలెను.

ఆసక్తి గల టెండరర్లు ఈ ఆఫీసులో స్థానికంగా ప్రచారం కోసం పుంచిన సాధారణ టెండరు నోటీసును చూడవలసిందిగా కోరబడుచున్నారు.

ఏ టెండరును గాని లేక అన్నింటిని కారణము చెప్పకుండా నిరాకరించే హక్కు కౌన్సిల్‌చే రిజర్వు చేసుకొనబడినది.

క్రమసం.	పని పేరు	అంచనా మొత్తం	ధరావతు	టెండరు షెడ్యూలు ఖరీదు	పూర్తిచేయ వేయవలసిన కాలము
		రు.	రు.	రు. పై.	
1.	వార్డు నెం. 11లో అమీర్ మహల్‌కు ఎదురుగా నున్న ఖాళీ స్థలంకు ప్రహరీగోడనిర్మించుట	13700	343	14—28	2 నెలలు

(సం.) ఎం. ఏ. జబ్బార్,
కమీషనరు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

సప్లిమెంటల్ నోటిఫికేషన్

డిస్ట్రిక్టు మునిసిఫ్ ఉద్యోగములకు సరాసరి రిక్రూట్‌మెంటు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ జుడిషియల్ సర్వీస్‌నందు డిస్ట్రిక్టు మునిసిఫ్ ఉద్యోగములకు రిక్రూట్‌మెంటు చేయుటకై దరఖాస్తులు కోరబడుచూ, యీ కమిషన్ వారి తేది 11—5—1972 గల నోటిఫికేషన్‌నకు దరిమిలా అభ్యర్థుల యొరుక విమిత్తము యీ క్రింది వివరములు ప్రకటించడమైనది.

1. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఫుల్ బెంచివారు ముల్కీ నిబంధనలు చెల్లవని తీర్పునిచ్చిన జడ్జిమెంటు మీద యీ రాష్ట్రము చేసియున్న అప్పీల్‌నందు సుప్రీం కోర్టు యివ్వగల దైవేక్షనులకు లోబడి, యీ రిక్రూట్‌మెంటు జరుపబడును.

2. లోగడ ప్రకటింపబడినట్లు, వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులు, దరఖాస్తు ఫీజు చెల్లింపబడుటనుండి మినహాయింపబడరు. ఫీజు చెల్లింపునుండి మినహాయింపులు కోరుచూ, తమ దరఖాస్తులను యిదివరకే దాఖలుచేసికొనియున్న అభ్యర్థులు, నిర్ణీత దరఖాస్తునకు ఫీజుక్రింద రు. 25/—లను చెల్లించి పొందిన చలానాను సరాసరిగా కమిషన్‌వారికి, యీ సప్లిమెంటల్ నోటిఫికేషన్ ప్రకటింపబడిన 14 దినములలోగా పంపవలసి గోరడమైనది. అట్లు చేయకున్న యెడల, లేదా 11—5—72 తేదీగల లోగడ నోటిఫికేషన్‌ను సరించియు, మరియు దరిమిలా ఈ తేదీ 23—6—72 వరకు పొడిగింపబడుటచేతను ఈ ఉద్యోగములకై అందుకొనబడిన దరఖాస్తులు, నిర్ణీత దరఖాస్తు చెల్లింపబడని కారణమువలన నిరాకరింపబడును.

3. ట్రాన్సఫర్ వలన జరుపబడు రిక్రూట్‌మెంటు విషయములో వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులను యీ ఉద్యోగములకు నియమించునప్పుడు వారికి, రిజర్వేషనులు యేవియు యుండవు. కాబట్టి పై ఉద్యోగములకు రిజర్వేషనులు యీ క్రింది విధముగా వుండగలవు.

	సరాసరి రిక్రూట్‌మెంట్‌నకు	ట్రాన్సఫర్ ద్వారా రిక్రూట్‌మెంటు ద్వారా
షెడ్యూల్డు కులములు	15	2
షెడ్యూల్డు తెగలు	5	1
వెనుకబడిన తరగతులు	27	లేదు
గ్రూప్ 'ఏ'	8	.....
గ్రూప్ 'బి'	11	.....
గ్రూప్ 'సి'	1	.....
గ్రూప్ 'డి'	7	.....
	27	
ఇతర వర్గములు	63	17
	110	20

4. అభ్యర్థులకు యిదివరకే నమ్మియ చేసిన "అభ్యర్థులకు సలహాలు" అను కాపీలలో మన్న II వ ప్యారాలోని "సి" మరియు "డి" అలుటములు యీ రిక్రూట్‌మెంటుకు చెందిన అభ్యర్థులకు వర్తించదు. అందుకు బదులుగా యీ క్రింద వివరించిన క్లాజులు వర్తించును.

(i) ఇండియన్ యూనియన్ వారి డిఫెన్స్ సర్వీసులందు పనిచేసియున్న అభ్యర్థుల విషయములో వీరు యితర విధముల అర్హులై యీ ఉద్యోగములకు తగియున్న యోగ్యత, వారి వయస్సు లెక్కించునప్పుడు వారి డిఫెన్స్ సర్వీసు కాలమును డిస్ట్రిక్టు మునిసిఫ్‌గా పరాసరి రిక్రూట్‌మెంటు చేసి నియమించుటకునాను నియమించబడును.

(ii) ఎస్.సి.సి. యందు పూర్తికాలపు ఇన్‌స్ట్రక్టరుగా పనిచేసిన అభ్యర్థి విషయములో వారు సదరు కోర్ నుండి తొలగింపబడినా, యితర విధముల తగియున్న యెడల, అట్టి అభ్యర్థి ఎస్.సి.సి. యందు చేసిన సర్వీస్ కాలపరిమితిని వారు డిస్ట్రిక్టు మునిసిఫ్‌గా సరాసరి రిక్రూట్‌మెంటు చేయబడి నియమించుటకుగాను మినహాయింపబడును. ఈ మినహాయింపులు ఉపయోగించుకొను అభ్యర్థులు, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి యెదుట, తాము ఎస్.సి.సి. యందు తమ ప్రాథమిక లేక పొడిగింపబడిన కాలపరిమితి తరువాత విడుదల చేయబడినట్లు సర్టిఫికేటు పొంది, సదరు సర్టిఫికేట్‌ను దాఖలు చేయవలెను.

5. ఈ ఉద్యోగములకు దరఖాస్తులను హైకోర్టువారు లేక ఆయా ఆఫీసర్లకు దాఖలు చేయవలసిన ఆఖరు తేదీని 5—7—1972 వరకు పొడిగింపబడినది.

హైదరాబాదులో చైత్ర విద్యాయుక్తి తెలుగులో సమర్థవంతమైన టైప్‌రైటర్ లభ్యమవ్వబడును.

ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయండి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైదరాబాదు

27—1—24 ఫీలాలుగారి గవర్నరుపేట, విజయవాడ—2.

కావలెను

యస్. సి. ఎ. హైస్కూలు సదరాయపాలెం, బాపట్ల తాలూకా

సైన్సు హైస్కూలుకుండు హెడ్మాస్టరు పోస్టు ఖాళీగానున్నది. పూర్తి యోగ్యత గల అభ్యర్థులనుండి ధరఖాస్తులు 10—7—72 లోగా కోరబడుచున్నవి. పూర్వానుభవము గల వారికి ప్రాధాన్యము యివ్వబడును. ధరఖాస్తులను గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి గారికి పంపవలెను. —కరస్పాండెంట్.

ప్రకటన

M/s. కాజ పోలిశెట్టి సుబ్బారావు సన్స్ (సదరం, కమీషన్ మర్చంట్స్), గుడివాడ, వారు యింటి నూలనుగా తెలియచేయుట చేసినది మా ఫారములో భాగస్తులయిన (1) కాజ వెంకటేశ్వర్లు (2) కాజ వెంకటరమణారావు (3) కాజ అతికోటేశ్వరరావుగారలు 3.19.6.72న ఫారమునుండి రిటైర్ అయినారు. కావున ఎవరు అయిన వారితో ఫారము తరపున లావాదేవీలు జరిపిన ఫారమునకు ఎట్టి సంబంధము లేదు.

మేనేజింగ్ పార్ట్నర్స్,
1 అలమూరి సుబ్బారావు
2 కొప్పురావూరి వెంకటేశ్వరరావు.

సి.పి.డబ్ల్యుడి, హైదరాబాద్

సి. ఆర్. పి. ఎఫ్ కు హైదరాబాద్ వద్ద భవనములు నిర్మించుటకు భారత ప్రెసిడెంటరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నెం. II పి. పి. డబ్ల్యు డి, నెం. 1—10—17 బ్లాక్ నగర్, హైదరాబాద్—20 వారు 17—7—1972 వరకు కోరుచున్నారు.

ఫీస్ II, సబ్‌హెడ్: జాబర్క్ (మూలాంతస్తులవి) 120 మందికి పంట గదిలో బ్లాకు (సింగిల్ స్టోరీడ్) 5 నెం. అందరా నిలువ రు. 17,81,807. టెండరు ఫారములను రు. 15 లవంతున 15.7.1972 వరకు పొందవచ్చును. నాతో వివరములకు 28.6.72 ఇండియన్ ట్రేడ్‌జర్నల్ చూడండి.

davp 635(480)72

ఎడ్యుకేషనల్

హిందూకాలేజి, గుంటూరు

29—6—72 తేదీన పునఃప్రారంభం. ఇంటర్మీడియట్, బి. ఎ., బి.ఎస్‌సి. మరియు బి.కామ్ (న్యూస్కీము) ముఖ్యమైన కాంబినేషన్ కోర్సులకు క్యాలిఫైయింగ్ ఎగ్జామినేషన్స్ రిజల్ట్స్ ప్రచురించిన వెంటనే అడ్మిషన్లు చేయబడును.

దరఖాస్తు ఫారాలు, ప్రాస్పెక్టస్ కావలసిన వారు రు. 3 లు నగదుగానైనా, లేక ఎం. ఒ. ద్వారా చెల్లించగిన, లేక ప్రిన్సిపాల్ పేర అభ్యర్థనతోడుగా రు. 3—50 లకు (క్రాస్డ్ పోస్టల్ ఆర్డరుతోడుగా 9" × 4" సైజు గల కవరు పంపి పొందవచ్చును.

విడిపడి కాంబినేషన్లకు విడివిడిగా దరఖాస్తు ఫారాలు పంపబడవు.

పరిమితమైన హాస్టలు సౌకర్యము మాత్రం కలదు.

(సం.) యస్. రామేంద్రశర్మ,
ది. 23—6—72 ప్రిన్సిపాల్.

జిల్లాపరిషద్ (ఎస్. డబ్ల్యు.) నెల్లూరు

టెండరు

డ్రస్ మేకింగ్ సెంటర్, ట్రంక్ రోడ్, నెల్లూరునకు కవర్లు, మరియు ఉపకరణములలో పనిచేయు కుట్టు యంత్రములను బురవైయింటిని సప్లయి చేయుటకై తేది 12—7—1972 సా. 4 గంటలకు లేక అంతకు ముందుగా డిస్ట్రిక్టు సోషియల్ వెల్‌ఫేర్ ఆఫీసువారి ఆఫీసు, నెల్లూరు వారినుండిగాని పూర్తి వివరములతో గల టెండరు ఫారములను పొందవచ్చును. టెండర్లను మీయేమీ పనిర్లలో పుంచి, సదరు కవరు మీద "వారితో పనిచేయు సెయిలర్ కుట్టుమిషనులను నెల్లూరు డ్రెస్ మేకింగ్ ట్రెయినింగు సెంటరునకు సప్లయి చేయుటకు టెండరు" అని వ్రాసి పంపవలెను. ఈ టెండరు కవర్లు నిర్ణీత తేదీలోగా, నెల్లూరు డిస్ట్రిక్టు సోషియల్ వెల్‌ఫేర్ ఆఫీసరు వారికి పంపవలెను.

టెండర్లు శ్రీకటారీ, జిల్లా పరిషత్, నెల్లూరు వారిచే తేది 12—7—72 సా. 4 గంటలకు నెల్లూరు జిల్లా పరిషత్ ఆఫీసు నందు తెరువబడును. టెండరు ఫారము ఖరీదు తిరుగు జమారాదు.

డి. పి హెచ్. వెంకటసుబ్బారావు,
శ్రీకటారీ,
జిల్లా పరిషత్, నెల్లూరు.

"ఏప్లవాత్మక నాయకత్వం ఏర్పడేవరకు సోషలిస్టు ఘోరం రద్దుకాదు"

— మోహన్ ధారియా స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, జూన్ 26: సోషలిస్టు పార్టీ కమిటీలో సిద్ధాంతం లేని వాదులను కాంగ్రెస్ పార్టీలో సమ్మిళితం కాంగ్రెస్ పెద్దలారా కార్యరూపకు నుంచి (సోషలిస్టు పోరు) పుండి తీసుకుంటని, కేంద్ర ప్రణాళికాశాఖ సహాయమంత్రి శ్రీ మోహన్ ధారియా విన్న సాయంత్రం భద్రుడు స్పష్టం చేశారు.

నగర సోషలిస్టు పోరం కార్యకర్తల సభలో శ్రీ ధారియా ప్రసంగిస్తూ కాంగ్రెస్ పోరం గురించి వస్తున్న విమర్శ గురించి ప్రస్తావించి, దేశ సాంఘిక వ్యవస్థలో సమగ్ర ఏప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చే సామర్థ్యం ఏర్పడే వరకు కాంగ్రెస్ పోరంను రద్దుచేసే ప్రశ్న లేదన్నారు.

నగర కాంగ్రెస్ పోరం అధ్యక్షులు శ్రీ పయ్యిడ్ రహమతుల్లా (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు. కన్వీనర్ శ్రీ కె. ఎం. భాస్ స్వాగతం చెప్పారు.

కాంగ్రెస్‌పోరం సభ్యులు సామాజిక ఇంజనీర్లు అని శ్రీ ధారియా తమ ప్రసంగం కొనసాగిస్తూ అభివర్ణించారు. సృజనాత్మకమయిన నిర్మాణాత్మకమయిన కార్యకలాపాలు చేయడమే వారి కర్తవ్యమని కేంద్ర మంత్రి అన్నారు.

ప్రభుత్వ యంత్రాంగం ద్వారా మాత్రమే సమాజంలో జాతీయమయిన మార్పు తీసుకొనిరాగలదని ప్రముఖ సోషలిస్టు నాయకుడు శ్రీ ధారియా పోరం సభ్యులను హెచ్చరించారు, పోరం సభ్యులు ప్రగతి పథగామియైన సూత్రధారులుగా వ్యవహరించాలని ఆయన ఉద్బోధించారు.

సమ్మేళనమునకు ముందు శుక్రవార్గం నడుపుతున్న ఏ వ్యక్తినయినా అరెస్టు ఎంతటి ఘోరాలో పుట్టనట్టికి అట్టి వారిని పోరం సభ్యులు ప్రతిఘటించాలని శ్రీ ధారియా పక్కాణించారు.

కాంగ్రెస్ పోరం ఒక ప్రత్యేక పార్టీగా వ్యవహరిస్తుందనే ఆరోపణలను శ్రీ రియా ఖండిస్తూ పోరం సభ్యులు ఆదర్శవంతమైన కాంగ్రెస్ వాదులుగావ్యవహరించాలని తమ్మహా లాడుతున్నారని చెప్పారు.

కాంగ్రెసు పార్టీ దశమాత్ర ప్రణాళిక చేపట్టడం కాంగ్రెసు పోరం విజయమని ఆయన అన్నారు. సామాజిక మార్పులకోసం అందరి సహకారం పొంది అందరూ పాల్గొనే ఉద్యమం చేయడం పోరం కర్తవ్యం కావాలని శ్రీ ధారియా వివరించారు.

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ కాంగ్రెసు పోరం సభ్యులు, కాంగ్రెసు సామ్యవాద కార్యక్రమంలో విశ్వాసం వున్న యువకులు ఒక దళంగా ఏర్పడి ప్రభుత్వం తలపెట్టిన భూ సంస్కరణలను సక్రమంగాను, కట్టుదిట్టంగాను అమలు జరిగేట్టు చూడాలని విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని ఉల్లంఘించడానికి యత్నించే స్వార్థపరయోజన శక్తులను, ఆర్థిక వ్యవస్థలో మార్పులను ప్రతిఘటించే దారిని నిరోధించడానికి పోరం సభ్యుల కృషి చేయవలసి ముఖ్యమంత్రి సూచించారు.

ఆ సమస్యలంతటిలోగా ధాన్యపుధరల అమలు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నట్టు శ్రీ పి. వి. నరసింహారావు గట్టిపరు. నష్టపోయిన రైతుల్ని ఆ కార్యక్రమం పూర్తి చేయకపోయితే ఆదేందు అయినా అది వార్త కాదని అయన అన్నారు సమభారత నిర్మాణంలో యువకులంతా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమభారత నిర్మాణంలో యువకులంతా ఇలా కలసి పాల్గొనేటందుకు గాను తమలో ఒక కార్యక్రమం రూపొందిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

ఇప్పుడు రెండే పార్టీలు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఒకటి సంస్కరణలకు అనుకూలాక్షం మరొకటి భూసంస్కరణలకు వ్యతిరేకపక్షం అని ఆయన అన్నారు.

అధినాయకసభ

కేంద్ర మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల సంఘం చర్చ

న్యూఢిల్లీ, జూన్ 26: భారత పాకిస్తాన్ మధ్య జరుగనున్న అధికారిక సమావేశం గురించి నే డక్కడ కేంద్ర మంత్రి వర్గానికి చెందిన రాజకీయ వ్యవహారాల సంఘం చర్చించింది.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అమెరికా, చెకోస్లోవాకియా, హంగేరీనాయకులతో అంతర్జాతీయ వ్యవహారాల గురించి జరిపిన మంతనాల వివరాలను సభ్యులకు తెలియజేసారు.

ఈ సమావేశంలోగా ధాకాలోని అమెరికా అధికారులు పూర్తి చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నట్టు శ్రీ పి. వి. నరసింహారావు గట్టిపరు. నష్టపోయిన రైతుల్ని ఆ కార్యక్రమం పూర్తి చేయకపోయితే ఆదేందు అయినా అది వార్త కాదని ఆయన అన్నారు సమభారత నిర్మాణంలో యువకులంతా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమభారత నిర్మాణంలో యువకులంతా ఇలా కలసి పాల్గొనేటందుకు గాను తమలో ఒక కార్యక్రమం రూపొందిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

ఇప్పుడు రెండే పార్టీలు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఒకటి సంస్కరణలకు అనుకూలాక్షం మరొకటి భూసంస్కరణలకు వ్యతిరేకపక్షం అని ఆయన అన్నారు.

బల్లేపల్లి హరిజనకాలనీ ప్రారంభం

ఇమ్మం, జూన్ 26 : ఇమ్మం నగరపాలక సమితి లోని బల్లేపల్లిలో షెడ్యూల్డు కులాల గృహాల కాలనీని అమెరికా కాన్సుల్ జనరల్ శ్రీ స్టీఫెన్ ఇ. స్పెన్సర్ దంపతులు ప్రారంభోత్సవం చేశారు. ఈ కాలనీలో 31 పెంకుటిళ్లు ఉన్నాయి. కలెక్టరు పి. ఎ. శ్రీ కె. ఎస్. స్వామి స్వాగతం చెప్పారు.

బల్లి కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి అధ్యక్షత వహించారు. పరిషత్ అధ్యక్షులు శ్రీ ఆర్. భువనసుందరరెడ్డి ప్రసంగించారు. డి. పి. ఒ. శ్రీ నారాయణం పుకూడా ప్రసంగించారు. టి. డి. ఒ. శ్రీ బి. వి. ఆర్. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

సిలిగురిలో కర్ఫ్యూ

పట్టణంలో అల్లర్లు, గృహదహనాలు

సిలిగురి, జూన్ 26: సిలిగురి పట్టణంలో మతపరమైన కాల్పులు, గృహ దహనాలు జరగడంతో నిన్న సాయంత్రం నుంచి పట్టణంలో కర్ఫ్యూ విధించారు. శాంతి, భద్రతలు నిర్వహణలో పౌర అధికారులకు తోడ్పడేందుకు సైన్యాన్ని పిలిచారు.

పోలీస్ బృందం జరిపిన స్వాధీక దాడులకు ఎదురుగా నిమిత్తం నెత్తిన్నుండి హెలికాప్టర్‌లో నుంచి కొందరుమీద దారిపై కాల్పులు జరిపారని, పారిపోతున్న ఇద్దరిని బయోనెట్ గాయాలు తగిలాయని, దరిమిలా ఇద్దరు కత్తి పట్టుకు గురయ్యారని పోలీసు వర్గాల ద్వారా తెలియింది.

హౌరాలో యుద్ధవాతావరణం 36 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

హౌరాలోని ఒక ఉద్యోగికి దేశద్రోహం చెలికాడనుకుని హౌరాలో యువజనులు తిరస్కరించారని, అతడి సమ్మానాన్ని అతడు తీసుకోనివ్వడానికి కూడా వారు అనుమతించలేదని సమీప ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి పోలీసు బృందం ఆ హౌరాలోకు వెళ్ళింది. పోలీసులకు, హౌరాలో యువజనులకి మధ్య వాగ్వివాదం జరుగుతున్న సమయంలో హౌరాలోనుంచి ఒక వ్యక్తి రెండుసార్లు తుపాకీతో కాల్చాడు. పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్ చేతి మీద పొట్టలోకు గాయాలయ్యాయి. ఇది జరగగానే కోపోద్రిక్తులయిన జనం అక్కడ గుమికూడి హోటల్‌కు మంటలు పట్ట పుస్తు మరి మరాడు హౌరాలోకరు విస్తుపెట్టారు. సైన్యం, పోలీసుదళాలు పట్టణంలో పహరా తిరుగుతున్నాయి.

——:o:——

సిమ్లాసభ ద్వారా శాంతి సాధన: బంగ్లా ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 26 : భారత—పాకిస్తాన్ శిఖరాగ్ర సమావేశం ఫలితంగా భారత ఉపఖండంలో శాంతి సాధన జరగగలదనే దాకాలో బంగ్లా నాయకులు ప్రముఖులు ఆశాభావంతో ఉన్నట్లు పి. టి. ఐ. ప్రత్యేక విలేకరి రాసినవ్ వ్రాస్తున్నారు.

భారత్ నుండి వచ్చిన పత్రికా విలేకరులు, అధికారులు, రాజకీయవేత్తలతో దాకాలోని వారు ముఖ్యంగా శిఖరాగ్ర సభ గురించే చర్చిస్తున్నారు.

బంగ్లా బంధు ముజీబ్ ఆయన సహచరులు పాటుకు శిఖరాగ్ర సభ గురించి విశేషంగా వ్యాఖ్యానాలు చేయటం లేదు. తాము ఏవైనా వ్యాఖ్యానాలుచేస్తే వాటికివిరోధార్థాలు తీసి శ్రీ భుట్టో శిఖరాగ్రసభలోతాలకుభారత్‌ను బాధ్యతాలిగా చేయవచ్చునే భావంతోనే బంగ్లా నాయకులు జాగ్రత్తగా వుంటున్నారు.

శాంతి సాధన కృషిలో భారత్ పాకిస్తాన్ నాయకులకు విజయం చేకూరాలనే బంగ్లా నాయకులు కోరుతున్నారు. అయితే బంగ్లా దేశ్‌కు సంబంధించిన సమస్యల విషయంలో మటుకు కొత్త దేశాన్ని సంప్రదించకుండా ఏమి చేయబూనికి ఏలలేదనే పీరు పట్టుబడుతున్నారు. తమ వాదాన్ని భారత్ నమ్ముతున్న సంగతి వీరికి తెలుసు.

సిమ్లా శిఖరాగ్ర సభలో చర్చకు రాగల అంశాలను గురించి భారత్ బంగ్లాదేశ్‌లు పరస్పరం చర్చించుకుంటూనే వున్నాయి. శిఖరాగ్ర సభ జరిగే సమయంలో గూడా సభ తీరుతెన్నులు గురించి ఎప్పటికప్పుడు వంగబంధుకు తెలియజేస్తారు.

బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించనిదే శ్రీ భుట్టోతో ముఖాముఖి గాని, మధ్యవర్తుల సమక్షంలో గాని చర్చలు జరగటానికి వీలు లేదని షేక్ ముజిబ్ అనుసరిస్తున్న గట్టి విధానాల నుండి ఆయనను మరలించటానికి గత కొద్దివారాలుగా ఎన్నోదేశాలు ప్రయత్నం చేసి విఫలమైనాయి. బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ నుండు గుర్తించాలన్న షరతు పెట్టకుండా శ్రీ భుట్టోను కలుసుకోవలసిందిగా షేక్ ముజిబ్‌కు నచ్చచెప్పటానికి అమెరికా కొన్ని పాశ్చాత్య దేశాలు, ఇండోనేషియా ప్రయత్నం చేసిన విషయం విదితమే.

యుద్ధకైదీల విషయంలో గూడా బంగ్లాదేశ్ తమ పట్టుదల నడలించడంలేదు. మానవతాపై మారణహోమం జరిపినవారిని విచారించి తీరాలని బంగ్లాదేశ్ పట్టుదలతో వున్నది. అయితే యుద్ధకైదీలందరిపైన విచారణకు ప్రయత్నాలు జరగటంలేదు. సుమారు 200 మంది కైదీల విషయమై చర్యాపూర్తి అయినదని, వారిపై శిక్షలు తయారైనాయి.

పాక్ దుండగులతో చేతులుకలిపి బంగ్లా ప్రజలపై అత్యాచారాలు జరిపిన అధికారులు, పోలీసులు మొదలైన వారిపై యిప్పుడు విచారణ జరుగుతున్నది.

బంగ్లాదేశ్‌లో అతి తీవ్రవాదులు, అధికవిత్తవారులు భారత్‌పై దుష్ప్రచారం సాగిస్తున్నారు. అయితే ప్రభుత్వాధికారులు అవామీలీగ్ నాయకులు మాత్రం భారత్‌ను శ్రీమతి గాంధి విధానాల పట్ల పూర్తి విశ్వాసం కలిగివున్నారు.

బీహార్ ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానం

ప్రతిపక్ష నాయకుడు టాకూర్‌చే ప్రతిపాదన

పాట్నా, జూన్ 26 : మూడు మాసాల క్రితం ఏర్పడిన కేదారపాండే మంత్రివర్గంపై పోటీ ఉదయం బీహార్ శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ కర్పూరీ ఠాకూర్ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించారు.

ప్రస్తుత ప్రభుత్వం పై నిస్సారాపాకానికి ఈ క్రింది కారణాలను తీర్మానంలో పేర్కొనడం జరిగింది.

"శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమయింది. ప్రాణాలు, ఆస్తులకు భద్రత లేదని ప్రజలు అభిప్రాయం పడుతున్నారు.

"కనీ వినీ ఎరుగని దుర్భిక్ష పరిస్థితులు నెలకొని ప్రజలు క్షుద్బాధతో అలమటిస్తున్నారు. నిరుద్యోగం ప్రజలలో మయింది. ఈ పరిస్థితులను ఎదుర్కొనడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొనక పోగా ప్రభుత్వ ముఖ్యులు మామూలు కార్యక్రమాలన్నీ కొనసాగిస్తున్నది.

పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణప్రాంతాలలోను కూడా తీవ్రంగా ఉన్న మంచినీటి కొరతను పరిష్కరించడానికి ప్రభుత్వం యే చర్యలు తీసుకొనలేదు.

బీహార్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షలు నిర్వహించడంలో మైదిలీని నిర్లక్ష్యించడం ద్వారా పలిన్న లాయిలు మాట్లాడే ప్రజల మధ్య చీలికలు తేవటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది"

ఈ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడినప్పుడు సభలో సభ్యుల సంఖ్య చాలా లుచగా వుంది. ప్రతిపక్షాల వరుసలో రెండు వందల్లో మంది, ప్రభుత్వ పక్షాల వారు 75 మంది వున్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ టాకూర్ తమ ఉపన్యాసంలో ప్రస్తుత ప్రభుత్వం దయా దాక్షిణ్యాలు లేదని అన్నారు.

శ్రీ టాకూర్ పోలీసులు అత్యాచారానికి సంబంధించిన కొన్ని సంఘటనలను ఉదహరిస్తూ ప్రభుత్వం బాహాటంగా వీటిని సమర్థిస్తున్నదని అన్నారు.

భాగల్పూర్ ప్రత్యేక సెంట్రల్‌జైల్లో కాల్పులపై ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ పాండే ఒక ప్రకటన చేస్తూ, అధికారముతో పోతే సుల వైతిక స్థితిని దిగజార్చే చర్యను ప్రభుత్వం తీసుకోబోదని అన్నారని, ప్రభుత్వం వీరికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు దీనివల్ల ఋజువవుతున్నదని శ్రీ టాకూర్ అన్నారు.

పోలీసులు కాల్పులుగాని, లాఠీఛార్జీగాని జరిపితే దానికి బాధ్యులైన వారిపై ప్రభుత్వం ఏలాంటి చర్య తీసుకొనలేదని కూడా దాని అర్థమని శ్రీ టాకూర్ అన్నారు.

ఫ్రాన్స్ అణ్వస్త్ర పరీక్షల కార్యక్రమంలో మార్పు లేదు

పారిస్, జూన్ 26: పసిఫిక్ ప్రాంతంలోని దేశాలు ఒత్తిడి చేస్తున్న స్పష్టికీ, ఫ్రాన్స్ సిఫికోలో తన అణ్వస్త్ర పరీక్షల నిర్వహణ కార్యక్రమం అమలు జరపగలదని రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

ఈ అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించాలన్న తమ పథకంలో ఎలాంటి మార్పు లేదని ఆ ప్రతినిధి అన్నారు.

ఈ అణ్వస్త్రపరీక్షలు జరవరాదని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్, పెక్కు దక్షిణ అమెరికన్ దేశాలు (ఫ్రాన్స్ పై ఒత్తిడి చేస్తున్నట్లు ఇక్కడ వ్యాపించిన వార్తలను పురస్కరించుకొనియున్న పై ప్రకటనచేశారు.

వెనుకబడిన ప్రాంతాలలో తంతి తపాలా సర్వీసుల మెరుగుదల

పెద్ద ఎత్తున కృషి జరుగుతున్నట్లు కేంద్రమంత్రి శ్రీ బహుగుణ ప్రకటన

భోపాల్, జూన్ 26 : దేశంలో, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో కొండ ప్రాంతాలలో, తంతి, తపాలా సర్వీసులను మెరుగుపరచడానికి బ్రహ్మాండమయిన కృషిజరుగుతోందని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నేడ్ల యిక్కడ ప్రకటించారు.

పోస్టుమెంటు సభ్యుల సలహా సంప్రతింపుల సంఘం సమావేశంలో శ్రీ బహుగుణ మాట్లాడుతూ దేశంలో కొయాస్కీలో మెట్రోవేస సౌకర్యాలను విస్తరించే సమయంలో పాయింట్ సర్క్యూట్‌పాసే డైరెక్ట్ సర్క్యూట్‌లను వీలయినంత వరకు ప్రవేశపెట్టడానికి ప్రయత్నం జరుగుతుందని అన్నారు.

అయితే సమస్యాత్మక ప్రదేశాలలో ఆహాసీళ్ళను, లాయిరాలను, జిల్లా కేంద్ర పట్టణాలతోను, గ్రామీణ కేంద్ర పట్టణాలను, గ్రామీణ రాజధాని నగరాలతోను, రాష్

వచ్చే మార్చి ఆఖరుకు ఉక్కు ఫ్యాక్టరీకి స్థల సేకరణ పూర్తి

శాసనమండలిలో మంత్రి శ్రీ వెంగళరావు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26: నిజాం మంత్రి శ్రీ జలగం వెంగళరావు శాసనమండలిలో విశాఖపట్నం ఉక్కు కర్మాగార నిర్మాణం విషయంలో ఎలాంటి సందేహం లేదని, వచ్చే మార్చి ఆఖరుకు స్థల సేకరణ జరుగుతుందని చెప్పారు.

శ్రీ జి. అమృతారావు విశాఖపట్నం చుట్టుప్రక్కల పోలీసు పరిశ్రమల స్థాపన నుకింది అడిగిన ప్రశ్న పై వచ్చిన ప్రశ్నలకు బదులుగా ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి పై ప్రకటన చేశారు. 1966 లో పుష్కల రేటులో ప్రకారం భూమి సేకరించబడుతున్నదని భూమి సేకరణకు శాసనసభలో ఒక బిల్లు కూడా తీసుకు వస్తారని మంత్రి చెప్పారు. ఈ లోపల గోదావరి నుంచి విశాఖపట్నంకు నీరు తీసుకు వెళ్లే పథకంఅనుకు అపేక్షించబడ్డారు.

మంత్రి శ్రీ వెంగళరావు శ్రీ వై.వి. కృష్ణారావుకు సమాధానంగా హైదరాబాద్‌లో ఏడాదికి 5 వేల ట్రాక్టర్లను ఉత్పత్తి చేసే కర్మాగారం ఒకటి రుమేనియన్ సహకారంతో ఏర్పాటు అవుతుందని, దానికి వాలుగుర్నర కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టబడిందని కొండు నేల మందికి అది ఉపాధిప్రదమైనదని చెప్పారు.

శ్రీ భుజంగరావు ప్రశ్నకుపరిశ్రమల మంత్రి శ్రీ వెంగళరావు సమాధానమిస్తూ రాయలసీమలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన ఒక నైలాన్‌నూలు కర్మాగారం, కోస్తా జిల్లాల్లో పైర్లు, ట్యూబ్ స్థాపన పరిశ్రమ నెలకొల్పబడుతుందని చెప్పారు. వాటికి భారత ప్రభుత్వ అనుమతి కూడా లభించిందని అన్నారు.

పురపాలక సంఘాల శాఖామంత్రి శ్రీ మాణిక్‌రావు శ్రీ వై. వి. కృష్ణారావుకు సమాధానంగా బస్సులకు చేసిన చార్జీల పెంపుతో అధికం చేసే విషయంపరిశీలించబడింది ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

చవాన్‌తో రాష్ట్ర వాణిజ్యవేత్తల సమావేశం

వినతిపత్రం సమర్పణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26 : అఖిలభారత ఉత్పత్తిదారుల సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వాణిజ్య మండలుల సమాఖ్య సభ్యులు గల ప్రతినిధివర్గము నిన్న శుక్రవారంనాడు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను ఇక్కడ కలుసుకుని ఒక వినతిపత్రం సమర్పించింది.

శ్రీ చవాన్ ఈ వినతి పత్రంలోని అంశాలపై ఈ ప్రతినిధివర్గ సభ్యులతో చర్చించారు.

వర్షాలు ఆలస్యంగా రావడం వల్ల, భూమితాల పరిమితి శాసనం వల్ల వ్యవసాయోత్పత్తులు దెబ్బతినే ప్రమాదం కలదని, దీనివల్ల భారలపై మరింత ఒత్తిడి తలపడుతుందని ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు.

పారిశ్రామికరంగంలో కర్మాగారాలు తగ్గడానికి వ్యవసాయోత్పత్తులు తోడ్పడతాయి. కాని రిజర్వు బ్యాంకు ఋణాలలో కోత పెట్టినందున ఈ ఏడాదిలో వ్యవసాయోత్పత్తులు తగ్గిపోవడం ఖాయం. తత్ఫలితంగా ద్రవ్యోల్బణం పెరుగుతుంది.

పట్టణ ప్రాంతాలలో ఆస్తులపై పరిమితి విధించడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. దీనివల్ల పొదుపు చేయాలన్న లక్ష్యం దెబ్బతింటుంది. పట్టణ ఆస్తులు కేంద్రీకృతం కాకుండా ప్రస్తుతమున్న సమ్మిళిత విధానం గట్టిగానే ఉన్నది.

ఒకవేళ పట్టణ ఆస్తులపై పరిమితి విధించే పక్షములో అన్ని రకాల పారిశ్రామిక, వాణిజ్య సంస్థల ఆస్తుల జోలికి రావద్దని కోరుతున్నాము, అని ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు.

ఈ ప్రతినిధివర్గ సభ్యులు — శ్రీయుతులు అఖిలభారత ఉత్పత్తిదారుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జి. వి. ఎస్. మణి, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షుడు రవేష్ సంధలాపొటా, రామారావుమాదాల, పి. ఎల్. భండారి, ఎ. ఎం. లాల్, బనారసి లాల్‌గుప్తా, కె. గోపాలరావు, జి. పంగిలాల్‌నురనా, బి. ఎస్. రాధి.



గురజాలమోతె గ్రామంలో పోలీసు కాల్పులు

బాలిక మృతి: గుంపు దొమ్మికి పాల్పడగా ఆత్మరక్షణార్థం రక్షకభటుల చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 26 : వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకా గురజాల మోతె అని పరిహద్దు గ్రామంలో మొన్న పోలీసులు ఆత్మరక్షణార్థం కాల్పులు జరుపగా పదినంవత్సరాల బాలిక మృతి చెందినట్లు వేడిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

తీవ్రవాదులు ఆ గ్రామంలో దాగుకొని ఉన్నట్లు సమాచారం తెలిసి కమ్మంజిల్లా బయ్యారం పోలీసు సబ్—ఇన్‌స్పెక్టరు ఎర్రిందు పోలీసు ఆసిస్టెంటు సబ్—ఇన్‌స్పెక్టరు సురేంద్ర ఏడుగురు కానిస్టేబుళ్లను తీసుకుని 24వ తేదీ సాయంత్రం గురజాలమోతె గ్రామం వెళ్లారు.

గ్రామంలోకి పోలీసులు వెళ్లి తమ గృహాలను సోదా చేయకుండా నిరోధించడానికి నూరు మంది వ్యక్తులు సాయుధులై నిలబడినారు. పోలీసులు విధి నిర్వహణ చేయకుండా నిరోధించడం మంచిదికాదని పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు ఆ గుంపును బెదిరిస్తున్న సమయంలో పరిసర గ్రామానికి చెందిన రెండు వందల మంది కర్రలు ఆయుధాలతో పోలీసులను ఎదుర్కొని రాళ్లు రువ్వారు.

సబ్‌ఇన్‌స్పెక్టరు ఏడుగురు కానిస్టేబుళ్లు గాయపడినారు. ముందు హెచ్చరిక చేసి ఆత్మరక్షణార్థం పోలీసులు కాల్పులు జరుపగా పదినంవత్సరాల బాలిక అక్కడిక్కడే మరణించింది. గుంపు చెదిరిపోయింది. నర్సంపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జంటనగరాలలో ప్రైవేట్‌స్కూళ్లపై మోజు

అడ్మిషన్లకు రద్దీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 26 : అన్ని పాఠశాలలు నేడు గురువారం నాడు తెరువబడినవి. జంట నగరాలలోని పాఠశాలలలో అడ్మిషన్ల కోసం రద్దీ అధికంగా ఉన్నది. ముఖ్యంగా ప్రైవేట్ మేనేజిమెంట్లు గల స్కూళ్లలో ఈ రద్దీ హెచ్చుగా ఉన్నది.

స్కూళ్లు 'భవన విధి'కి విరాళం ఇవ్వడానికి కూడా తల్లిదండ్రులు సిద్ధపడుతున్నారు.

ప్రైవేట్ స్కూళ్లపై మోజు కలగడానికి వాటిలో ప్రతిభగల్గిన్నకు అర్హత గల ఉపాధ్యాయులను నియమించడం ఒక కారణంగా కనిపిస్తున్నది.

ప్రభుత్వ పాఠశాలలలో అవసరాలకు తగిన విధంగా ఉపాధ్యాయులను నియమించడం లేదని పేర్కొనబడింది.

■ ప్రాథమిక పాఠశాలలో అయితే ఉపాధ్యాయులసంఖ్య తక్కువగా ఉన్నందున పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉన్నది.

విశాఖ అభివృద్ధికి బృహత్పథకం

శాసనమండలిలో మంత్రి మాణిక్‌రావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26 : పురపాలక సంస్థల పరిపాలన శాఖ మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు, శ్రీ ఎం. వి. రెడ్డి సావధాన తీర్మానానికి బదులుగా శాసనమండలిలో, విశాఖపట్నం అభివృద్ధికి 1969 నుంచి 63 కోట్లు రూపాయల ఖర్చుతో ఒక పథకం తయారైనదని చెప్పారు. దానికి 18 ఏళ్లు గడువు పెట్టబడినదన్నారు.

1969—74 సంవత్సరాల మధ్య 15 కోట్లు 53 లక్షల రూపాయలు, రెండవ దశలో 1978—80 మధ్య 21 కోట్లు 56 లక్షల రూపాయలు, మూడవ దశలో 1981—86 వరకు 26 కోట్లు 91 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారని మంత్రి చెప్పారు.

విశాఖపట్నం పట్టణాభివృద్ధి సంస్థయే కాకుండా పి. డబ్ల్యు. డి. ప్రజారోగ్య శాఖ విద్యాశాఖ, పరిశ్రమలు, రైల్వేలు కూడా ఈ పథకాలు అమలు చేస్తాయని, పేదల గృహనిర్మాణ పథకం కూడా అమలు జరుగుతోందని, రాష్ట్రప్రభుత్వం, జీవిత బీమా సంస్థ సహాయపడుతున్నదని మంత్రి చెప్పారు.

కేంద్రప్రభుత్వం నుంచి 8 కోట్లు 63 లక్షల రూపాయల సంకు సహాయాన్ని పట్టణాభివృద్ధి సంస్థ అడిగిన దివ్వారు.

గృహనిర్మాణ వ్యవస్థ పట్టణాభివృద్ధి సంస్థకు యిచ్చేలక్ష్యంలో సహాయం ఎంత వుండేది ఇంకాతెలియలేదని మంత్రి చెప్పారు.

పశ్చిమరంగంలో సైన్యం ఉపసంహరణ, ఖైదీల అప్పగింతపై సిమ్లాలో చర్చలు

పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ఫికర్‌అలీ భుట్టో ప్రకటన: భారత్ వెలుపలి ప్రాంతంలో బంగ్లాదేశ్ ప్రధానితో వచ్చే నెలలో మంతనాలకు సంసిద్ధత

కరాచి, జూన్ 26: భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో రావలసి సిమ్లాలో ఇండో పాక్ శిఖరాగ్ర సమావేశంలో పశ్చిమ పాకిస్తాన్‌లో సైన్యాల ఉపసంహరణ, పాక్ యుద్ధ ఖైదీల అప్పగింత, యుద్ధ ఖైదీలను బంగ్లాదేశ్ నిర్బంధ జరుపుతూనే పరిష్కరించుటకు గురించి చర్చించగలమని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టో చిన్న విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

భారత ప్రధానితో తాను జరిపే సమావేశం ఆరు సమావేశం కాబోదని గూడా ఆయన అన్నారు. రెండు దేశాలకు చెందిన సమస్యలు ఒక్క సమావేశంలోనే పరిష్కారం కాజాలవు కాబట్టి భారత నాయకులతో తాము మళ్లీ చర్చలు జరుపవలసివస్తుందని భావిస్తున్నట్లు కూడా శ్రీ భుట్టో అన్నారు.

వచ్చేనెలలో భారత్ తప్ప ప్రపంచంలో ఎక్కడో ఒకచోట బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబ్‌ను కలుసుకోవలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లమధ్య భవిష్యత్తులో వుండదగు సంబంధాలను గురించి చర్చించేందుకు ఢాకా వెళ్ళటానికి గూడా తాము సిద్ధంగా వున్నట్లు శ్రీ భుట్టో పేర్కొన్నారు.

అస్సాం వరదలు: మృతుల సంఖ్య 25కి పెరుగుదల

గౌహతి, జూన్ 26 : అస్సాంలో వరదలలో దుర్మరణం పాలయినవారిసంఖ్య 25 కి పెరిగింది.

కచార్‌జిల్లాలో నిన్న ఇద్దరు మరణించారు.

ఉత్తర కామరూప్‌లో బ్రహ్మపుత్ర, దాని ఉపనదుల వరద తగ్గుముఖం పట్టినప్పటికీ నవుగాంగ్, మికిర్‌కొండల జిల్లాలలో పరిస్థితి నేడు మరింతగా విషమించింది.

శాసనమండలి ఎన్నికల పర్యవేక్షణ

ఎన్నికల సంఘానికి కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్26: ఇటీవల ఆంధ్రప్రదేశ్ శాసనసభనుండి రాజ్యసభకు జరిగిన ఎన్నికలో ఏయే సభ్యులు ఎవరెవరికి వోట్లు వేశారో తమకు తెలుపనని కాంగ్రెసుపార్టీలోని ప్రముఖ నాయకులు చెబుతున్న దృష్ట్యా శాసనసభ నుండి శాసనమండలికి జరుగనున్న ఎన్నికలలోకూడా యిదేవిధంగా ఏ సభ్యులు ఎవరికి వోటు చేయగలో తెలుసుకొనే అవకాశం వున్నదని కాబట్టి యీ ఎన్నికల పర్యవేక్షణకు ఎన్నికలసంఘం తమ ప్రతినిధిని పంపించాలని కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం సభ్యుడు శ్రీ ఎస్. రాజశేఖరరెడ్డి, శాసనసభలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ వి. శ్రీకృష్ణ, శాసనమండలిలో పార్టీ నాయకుడు శ్రీ వై. వి. కృష్ణారావు కోరారు.

ఈ విధంగా హరు ఎన్నికల సంఘానికి ఒక తంతి కూడా పంపారు.

శాసనసభ సభ్యులలో కాంగ్రెసు పార్టీ నాయకులువెన్నుకోదగినంతగా భయభ్రాంతులకు కలుగజేస్తున్నారు. కాబట్టి శాసన మండలికి జరుగనున్న ఎన్నికలలో రహస్య వోటింగ్ పద్ధతి జరుగుతుందని చెప్పటం కష్టమని కూడా వారు నేడు విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

సి. పి. ఐ. తరఫున కూడా ఒక అభ్యర్థి పోటీ చేస్తున్నందున ఎన్నికల సంఘానికి ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు వారు అన్నారు.

శాసన మండలికి ఎన్నికలు జరిగిన తరవాత ఎన్నికల సంఘం ప్రత్యేక ప్రతినిధి బాలెట్ పత్రాలు సీళ్లుమేసి ఢిల్లీలో ఎన్నికల సంఘం ఆదేశంలో వుండేటట్లు చేయాలని కూడా వారు కోరారు.

హిమాలయపరిసరాలలో విద్యార్థుల విహారం

రాజధానికి పునరాగమనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూ 26: మానవజాతీయ హిమాలయ పర్వత పరిసర విహార కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీకి ప్రాతినిధ్యంవహించి పాల్గొన్న నలుగురు విద్యార్థులు గతవారంరాష్ట్ర రాజధానికి తిరిగి వచ్చారు.

14 రోజులు నడిచిన యీ కార్యక్రమంలో వారు కులూ లోయ, మనాలి, పాలంగేసలా గులాబా, రోహ్‌టాంగ్ కనుమ, భృగుసరస్సు మందర్శించారు.

భృగు సరస్సు చేరుటకు వారు 14500 అడుగుల ఎత్తుకు పాదయాత్ర జరుపవలసి వచ్చింది.

వారు జరిపిన హిమాలయ విహారం గురించి ఎంతో ఉత్సాహంతో స్మరించుకుంటూ యీ విద్యార్థులు నల్గురూ, హిమాలయ రమణీయ పరిసరాలలో విహారం గురించి అప్పటి ప్రకృతి రామణీయకత గురించీ, ముచ్చట చెంది అభిప్రాయపడినారు.

ఈ విద్యార్థులు శ్రీ సుధాకరరావు (గ్రూపు నాయకుడు), శ్రీ సురేష్‌బాబు, శ్రీ బాపిరెడ్డి, శ్రీ రవికుమార్.

వీరోచితకృత్యానికి రాష్ట్రపతి పతకం

పోలీసు కానిస్టేబుల్ వెంకటేశ్వరరావుకు లభ్యం

న్యూఢిల్లీ, జూన్ 26 : పశ్చిమగోదావరి జిల్లా పోలీసు కానిస్టేబుల్ శ్రీ పాతన వెంకటేశ్వరరావుకు సాహసం ప్రదర్శించినందుకు రాష్ట్రపతి పోలీసు పతకం యిచ్చారు. అలీయంలో మంటలలో చిక్కుకొన్న బాలుని ధైర్యసాహసాలు ప్రదర్శించి ఆయన రక్షించారు.

ఖమ్మంలో సహస్ర ఘటాభిషేకం

ఖమ్మం, జూన్ 26 :వెన్నెంటనే వర్షాలు కురియడానికి ఖమ్మం పట్టణంలోని గుటటు పల్లేశ్వర స్వామి వారికి సహస్ర ఘటాభిషేకం చేశారు.

15 ఎకరాల గరిష్ట పరిమితి: మైసూరు సంస్థాకాంగ్రెసు విజ్ఞప్తి

బెంగుళూరు, జూన్ 26 : మైసూరు రాష్ట్రంలో భూమి గరిష్ట పరిమితి 15 ఎకరాలుగా నిర్ణయించాలని రాష్ట్ర సంస్థా కాంగ్రెసు సంఘం నేడు ఒక తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ, భూపంపకరణ లక్ష్యం త్వరగా సమగ్రశాసనం చేయవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

మైసూరులో భూమి గరిష్ట పరిమితి 10 ఎకరాలుగా వుండాలని మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఇదివరకు నిర్ణయించింది. పొట్ట భూమి గరిష్ట పరిమితి 75 ఎకరాలుగా వుండాలని కూడా సంస్థా కాంగ్రెసు సంఘం నేడు జరిపిన సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నది. సమావేశానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ వీరేంద్ర పాటిల్ అధ్యక్షత వహించారు. కాంగ్రెసు నిర్ణయించినట్లు పట్టణ ఆస్తుల పరిమితి రు. 2 లక్షలుగాక రు. 5 లక్షలుగా ఈ పరిమితి వుండాలని కూడా సంస్థా కాంగ్రెసు తమ తీర్మానంలో కోరింది.

ఒక వ్యక్తికి ఒక వృత్తి మాత్రమే వుండాలని కాంగ్రెసు లోగడ చేసిన నిర్ణయం అమలు జరిపితే దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన జరుగుటలుందని గూడ తమ తీర్మానంలో సంస్థా కాంగ్రెసు హెచ్చరించింది.

దేశంలో బలహీనవర్గాల సముద్ధరణకు అమెరికా తోడ్పాటు

ఖమ్మంలో కుష్ఠు వ్యాధి నివారణా కేంద్రానికి శంకుస్థాపన

(స్వకీయ విలేఖరి)

ఖమ్మం, జూన్ 26 : ఖమ్మం పట్టణానికి రెండు కిలో మీటర్ల దూరంలో నిర్మింపతలపెట్టిన కుష్ఠువ్యాధి నివారణ కేంద్రానికి భారతదేశంలోని అమెరికా కాన్సుల్ జనరల్ జానియర్ శ్రీ ఫ్రేస్ ఇ. పామర్ నేడిక్కడ శంకుస్థాపన గావించారు. ఈ కేంద్రం నిర్మాణానికి రూ. 6 లక్షలుఖర్చు కాగలదని అంచనా.

హిందూ కుష్ఠు నివారణ సంఘంవారి ఆధ్వర్యంలో ఈ కేంద్రం పనిచేస్తుంది. ఈ సంఘానికి జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఉపాధ్యక్షులుగా జిల్లాపరిషత్తు చెయిర్మెన్ శ్రీ ఆర్. భువనసుందర రెడ్డి, కార్యదర్శిగా జిల్లా వైద్య శాఖాధికారి శ్రీ కృష్ణారావు మరియు సభ్యులుగా పాల్వంచ శాసనసభ్యులు శ్రీ చేకూరి కాశయ్య, సింగరేణి కాలరీల పర్సనల్ అధికారి శ్రీ ఎన్. భాస్కరాచారి, డా. వై. రాధాకృష్ణ మూర్తి, శ్రీ పి. తిరుమలరావు ఉన్నారు.

పునాదిరాయి వేస్తూ శ్రీ స్ట్రేస్ ఇ. పామర్, భారతదేశంలోని బలహీనవర్గాల సముద్ధరణకు అమెరికా ప్రభుత్వం దీక్ష వహించిందని అన్నారు. భారత ప్రజలు ముఖ్యంగా రాజకీయ నాయకులు అమెరికా వైఖరిని సరి అయిన పంథాలో అవగాహన చేసుకోవాలని కోరారు. అంతర్జాతీయంగా వివిధ దేశాల సమున్నతికై అమెరికా ఆయా దేశాల అభివృద్ధి కొరకు కార్యక్రమాలకు ఇతోధికంగా నిధులను సేకరాయిస్తోందని ఆయన పేర్కొన్నారు. శ్రీ పామర్ వెంట ఆయన సతీమణీ కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టరు కార్యాలయములో ఏర్పాటుచేయబడిన సమావేశానికి శ్రీ పార్థసారథి అధ్యక్షత వహించారు కుష్ఠువ్యాధితో బాధపడుతున్నవారి సంఖ్య ఖమ్మం జిల్లాలో అధికంగా ఉన్నదని కలెక్టరు తెలిపారు. సందకు అయిదుగురి చొప్పున ఈ వ్యాధి వ్యాప్తిలో ఉన్నదని, ఇది మొత్తం రాష్ట్రం సగటుకన్నా అధికమని అన్నారు. దాదాపుగా 0 వేలమంది ఈ జిల్లాలో ప్రస్తుతం కుష్ఠువ్యాధి కలిగి ఉన్నారని పార్థసారథి పేర్కొన్నారు. ఈ సంఖ్య ఇంకను పెరుగుటకు అవకాశాలున్నాయని ఆయన తమ ఆందోళన వ్యక్తపరిచారు. ఏకీభవ ప్రాంతాలలో ఈ వ్యాధి వ్యాప్తి ఉధృతంగా ఉన్నదని చెప్పారు.

ఈ కేంద్రం అభివృద్ధికి అమెరికా ప్రోత్సాహ సహకారం లభించగలదని అమెరికా ప్రతినిధి శ్రీ పామర్ హామీనిచ్చారు. జిల్లాలో 4 కుష్ఠు వ్యాధి చికిత్స సబ్సిడియరీ కేంద్రాలు, 7 ఇతర కేంద్రాలు రెండు లక్షలమంది ప్రజలకు ఈ వ్యాధి నివారణ నిమిత్తము వుపయోగపడుతున్నాయి. ఖమ్మం పట్టణంలో కూడా మరియొక కేంద్రాన్ని స్థాపించ తలపెట్టారు. వ్యాధి సోకినవారి సౌకర్యార్థం ఒక గృహ కాలనీ కూడా నిర్మిస్తున్నారు. ఈ కాలనీలో 50 ఇళ్లుంటాయి. 'శర్' 'రెడ్‌క్రాస్' 'యునిసెఫ్' మరియు "రామకృష్ణ మిషన్" మొదలగు ప్రజా సంస్థలు రోగస్తులకు పోషణాహారాన్ని అందజేస్తాయి.

సమావేశానికి జిల్లాపరిషత్తు చెయిర్మెన్ శ్రీ భువనసుందరరెడ్డి, జిల్లా ప్రాథమికోపాధ్యాయుల సంఘాధ్యక్షులు శ్రీ ఎం. కె. మూర్తి, డా. జి. ఉపేంద్రరావు మరియు ఇతర ప్రభుత్వాధికారులు హాజరయ్యారు. (స్వ. వి.)

తెలంగాణా అభివృద్ధి సంఘం పునర్వ్యవస్థీకరణ

హైదరాబాదు, జూన్ 26 : రాష్ట్ర మంత్రి మండలి పునర్వ్యవస్థీకరించబడిన సందర్భంలో తెలంగాణా అభివృద్ధి సంఘాన్ని కూడా ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఈ సంఘానికి ముఖ్యమంత్రి అధ్యక్షుడు.

ఇతర సభ్యులు : శ్రీయుతులు డాక్టర్ బి. ఎన్. నంద్‌హాస్ (ప్రణాళిక సంఘసభ్యుడు) టి. హయగ్రీవాచారి, మహమ్మద్ ఇబ్రహీం అలీ అన్సారి, జె. వెంగళరావు, ఎం. మాధవ్ రావు, టి. అంజయ్య, కె. ప్రభాకరరెడ్డి, పి. నరసారెడ్డి (పీఠ మంత్రులు).

శ్రీ థామస్‌కి

మద్రాసు, జూన్ 26 : దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజరుగా రిటైర్ అయిన శ్రీ ఎం. థామస్‌కి, రైల్వే సర్వీస్ కమిషన్ (మద్రాసు) చెయిర్మెన్‌గా నేడు పదవీస్వీకారం చేశారు.



యువజన కార్యకర్తలకు శిక్షణ

హైదరాబాద్ సమావేశంలో నిర్ణయం

హైదరాబాదు, జూన్ 26 : సామ్యవాదం పట్ల ప్రధాన మంత్రి విధానాల పట్ల విశ్వాసం గల వివిధ యువజన సంస్థ సంయుక్త సమావేశం నిన్న ఇక్కడ శాసన సభ్యుడు ఎ. పి. సి.పి. ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ కె. వి. కేశవులు అధ్యక్షతన జరిగింది.

కాంగ్రెసు సంస్థను కార్యకర్తల ప్రాతిపదికగా గల పార్టీగా రూపొందించేందుకు పి. సి. పి. తల పెట్టిన శిక్షణ కార్యక్రమంలో యువజన కార్యకర్తలు పాల్గొనాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

మొదటి దఫాగా హైదరాబాద్‌లో 100 మందికి శిక్షణ ఇస్తారు.

దేవరకొండ మహిళా మండలి

నల్గొండ, జూన్ 26: దేవరకొండ మహిళా మండలిని 1971 — 72 సంవత్సరానికి ఉత్తమ మహిళా మండలిగా ఎన్నికచేసి రు 500 లు మంజూరు చేశారు.

అగ్నిప్రమాదాలు: ముఖ్యమంత్రి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

అన్నారు. శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి (జ.సం) అగ్నిప్రమాదాల కారణాలను సమగ్రంగాదర్యాప్తు చేయించి తక్షణ సహాయమేగాక ప్రమాదాల నివారణ చర్య చురుకుగా తీసుకోవాలన్నారు.

శ్రీ మన్నవ గిరిధరరావు (నేషనల్ డెమొక్రాట్) సమగ్ర దర్యాప్తు చేయకుండా ప్రమాదాలు రాజకీయ స్పర్థలవల్ల జరుగలేదని ముఖ్యమంత్రి ఆంతటివారు ప్రకటించడం వివేకవంతంగా లేదన్నారు.

రాజకీయ స్పర్థలవల్ల కొందరు ఆకతాయిలు యీ పని చేసి ఉంటారనే వాదన కాదనలేరని చెప్పారు.

శ్రీ అప్పికట్ల జోసెఫ్ (కాం) కేంద్ర ప్రభుత్వం అగ్ని బాధితులకు హెచ్చు సహాయం చేయాలన్నారు. శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వ) అగ్నిప్రమాదాల భీమా సత్వరం తీసుకు వచ్చి అది పేదవారికి ఉపయోగపడే విధంగా చేయాలన్నారు.

శ్రీ గుంటూరు భావనయ్య (మా.క)కోస్తా జిల్లాలలో కూడా రాయలసీమ తెలంగాణాలలో వలె మట్టిమిద్దెలలో కొంపలకంటే పక్కన్నా ఆలోచించాలన్నారు.

శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు (ఉపాధ్యాయ) తాలూకాకు ఒక అగ్నిమాపక దళాన్ని ఏర్పాటు చేయాలన్నారు. శ్రీ వై. సి. రంగారెడ్డి (జ సం) పేదలకు పంచిఇండ్లు నిర్మించడానికి భారత ప్రభుత్వం నుండి మద్రాసు ప్రభుత్వం లాగ మన ప్రభుత్వం కూడా హెచ్చు డబ్బు రాబట్టాలన్నారు.

శ్రీ కంపాల సూర్యప్రకాశరావు (కాం) ఉరుసుద్యలో గడ్డివాములు ఉండనివ్వరాదన్నారు

శ్రీ కె. నాగయ్య (సి. పి. ఐ) ఇప్పుడు ఇస్తున్న సహాయం చాలదంటేదన్నారు.

శ్రీ అక్కతకోటయ్య(కాం) చేనేత మగ్గాలు కలిగినవారికి మగ్గాలు యిప్పించాలన్నారు.

శ్రీ బి. కృష్ణచౌహాన్(కాం) కొత్తగా కట్టే ఇళ్లు అగ్ని ప్రమాదాలకు అతీతంగా ఉండేవిగా ఉండాలన్నారు.

పశ్చిమబెంగాల్ బడ్జెట్టు

మొత్తం రు. 13.35 కోట్లు లోటు: కొత్త పన్నులు లేవు

కలకత్తా, జూన్ 26 : పశ్చిమబెంగాల్ 1972—73 బడ్జెట్‌ను రు. 22.78 కోట్లు లోటుతో ఆర్థికమంత్రి శ్రీ శంకర్‌ఘోష్ శాసనసభలో ప్రతిపాదించారు.

రెవెన్యూ కాతాను మిగులు రు. 9.43 కోట్లు పోను, మొత్తం లోటు రు. 13.35 కోట్లుగా ఉంది. పరికోట్ల పేరుకు అదనపు పనరుల సేకరణకు ఉద్దేశిస్తున్నప్పటికీ కొత్త పన్నుల ప్రతిపాదనలు ఏవీ జరుగలేదు.

అసెంబ్లీలో తీవ్ర విమర్శ

(1 వ పేజీ తరువాయి)

తొమ్మిదిమాసాలుగా వర్షాలు లేక ప్రకాశం జిల్లా పేదప్రజలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని, క్షామ నివారణ చర్యలు సత్వరమే తీసుకోవాలని ఆయన కోరారు.

శ్రీ పాతిన సన్యాసిరావు(సి. పి. ఐ.)హామ్లా డుతూ, నిరుద్యోగ సమస్య నివారణకు బడ్జెట్‌లో ఎట్టి కేటాయింపులు చేయలేదన్నారు. పనరుల కోసం కేంద్రం పై ఆధారపడకుండా రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకోవాలని ఆయన చెప్పారు. నాగార్జునసాగర్‌కు కేటాయింపు తగ్గించినందుకు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

శ్రీ మజ్జితులసీదాసు (కాం) ప్రపంచబ్యాంకు పథకం క్రింద పశుధార ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడుతున్నందుకు ప్రభుత్వాన్ని ప్రశంసించారు. భూములు తీసుకున్నవారికి చెల్లించేందుకు బడ్జెట్‌లో కోటి రూపాయలు కేటాయించడం, భూసమీకరణల అమలుకు ప్రభుత్వ చిత్తశుద్ధికి తార్కాణమని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ కర్మాగారాలను జాతీయం చేయాలని ఆయన కోరారు.

మత్స్య పారిశ్రామికుల జీవన పరిస్థితులు మెరుగుపరచడానికి ఎక్కువ శ్రద్ధ వహించాలని శ్రీ తులసీదాసు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయంతోపాటు పరిశ్రమలు అభివృద్ధి చేస్తేనే ఆర్థిక ప్రగతి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

శ్రీ ఏనంత నాగేశ్వరరావు (కాం.) ప్రసంగిస్తూ విద్యావంతులలో నిరుద్యోగం ప్రబలిపోతున్నందుకు ఆందోళన వెలిబుచ్చారు. తమిళనాడులోవలె యువకులకు ఉపాధి కల్పించడానికి పథకాలు చేపట్టాలని ఆయన అన్నారు. నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రధమదశ పూర్తి అయితే నందిగామ తాలూకాకు నీరు ఇస్తామన్నారని, కాలువ పని 80 శాతం పూర్తి అయినట్లు ప్రభుత్వము ప్రకటించిందని, అయితే నందిగామ తాలూకాకు మాత్రం నీరు రాకపోవటంలో విడ్డూరమేమిటని ఆయన ప్రశ్నించారు. గ్రామాలలో దుర్భిక్ష పరిస్థితి నివారించడానికి పీటివతి కలుగ జేయడా ఆయన సూచించారు.

నిధి ర

గంటల పంచాంగం

శ్రీ పరీధావి నం. జ్యేష్ఠ బ. పాడ్యమి 1972వ సం. జూన్ 27 మంగళవారం: సూర్యు: ఉ. 5.54, పూర్వాషాఢ తె. 5.54, వర్జ్యం: ప. 1.34 మొదలు 3.16 వరకు

1972వ సం. జూన్ 28 బుధవారం జ్యేష్ఠ: బ. విదియ: రా. 1.47. ఉత్తరాషాఢ 24.00, వర్జ్యం: రా. 1.17 మొదలు 2.58 వరకు

ఆంధ్రపత్రిక

బలులియు యొనరింపె
సకలర యప్రియము తన మనంబునకును దా
వెరులకు నిడ సేయకునికి
పరమధర్మము పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీ పరీధావి నం. జ్యేష్ఠ బ. పాడ్యమి మంగళవారం

అధినాయక సభ: భారత్, పాకిస్తాన్ వైఖరులు

—:o:—

సిమ్లాలో జూన్ 28 నుంచి జరగనున్న అధినాయక సమావేశం గురించి ఇటు ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి, అటు పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టో మాట్లాడుతూ ఉన్నారు. ఉభయ దేశాలు గూడా ఉపఖండంలో శాంతిని, సయోధ్యను కోరుతున్నాయి. అటువంటి శాంతి ఏర్పడినప్పుడు ఉభయ దేశాల అభివృద్ధికి ఎన్నో సదవకాశాలు ఏర్పడతాయి. ఈ విషయాన్ని గురించి భారత ఆర్థిక మంత్రి చాలా స్పష్టంగా చెప్పారు. అయితే ఆ అధినాయక సమావేశం దగ్గరకు వచ్చేస్తున్నప్పుడు గూడా పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టో తమ మనస్సును నికరమైన స్థితిలో పెట్టుకొని మాట్లాడుతున్నట్లు గోచరించడం లేదు. పాకిస్తాన్ యోగక్షేమాలను పరటా పెట్టనని, తాము అటువంటి మనిషిని కామని ఆయన ఒక ప్రసంగంలో అన్నమాటలను బట్టి, ఇటువంటి ఊహ చేయడానికి కారణం ఏర్పడుతున్నది.

ఇక్కడ ఎవ్వరుగాని పాకిస్తాన్ యోగక్షేమాలను పరటా పెట్టాలని కోరడంలేదు. ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి బహు పర్యాయాలు పాకిస్తాన్ యొక్క శ్రేయస్సువే భారతదేశం కోరుతున్నదని స్పష్టం చేస్తూ వచ్చారు. ఇచ్చట అందరి యోగక్షేమాలు భద్రంగా ఉండవలసిన పరిస్థితి ఉంది. అప్పుడే ఉపఖండంలో శాంతికి, సయోధ్యకు మార్గం ఏర్పడుతుంది. ఇప్పుడు ఇక్కడ పాకిస్తాన్ యొక్క గత చరిత్రను గురించి ప్రస్తావించడం అనవసరం. అయినా, ఒక్కమాట చెప్పక తీరదు పాకిస్తాన్ అంటూ ఏర్పడిన దగ్గర నుంచి, ఆ దేశం అనుసరించిన విధానాలు, పద్ధతులు అటు పాకిస్తాన్ ప్రజల శ్రేయస్సుకు గాని, ఇటు ఉపఖండం యోగక్షేమాలకు గాని అనుకూలంగా పనిచేసింది లేదు. పాకిస్తాన్ చరిత్రలోని విషాద భరితమైన వృత్తాంతం ఇదే. ఈ విషయాన్ని ఇప్పుడు శ్రీ భుట్టో గ్రహించలేదని ఎవ్వరూ అనరు. అయినా ఆయన చారిత్రకమైన కొన్ని భ్రాంతులను విసర్జించలేకుండా ఉన్నారు. ఆ భ్రాంతులను విసర్జించగలిగితే, అప్పుడు తన ముందు ఉన్న వాస్తవిక పరిస్థితులు ఏమిటో ఆయనకు స్పష్టంగా గోచరమై, సమంజస మార్గం గోచరిస్తుంది.

ఆయన గ్రహించి, విధిగా గుర్తించ వలసిన వాస్తవాలలో బంగ్లాదేశ్ ఒకటి. సర్వస్వతంత్ర మైన బంగ్లాదేశ్ రిపబ్లిక్‌ను పాకిస్తాన్ గుర్తించగానే శ్రీ భుట్టో ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలు పరిష్కారంకావు. ఈ విషయంలో ఆయన జాగు ఎందుకు చేస్తున్నారో తెలియడంలేదు. భారత్ దేశంతో అధినాయక సమావేశంలో శ్రీ భుట్టో ఎటువంటి సమస్యలను గురించి చర్చించినా, బంగ్లాదేశ్‌తో సంబంధం ఉన్నసమస్యలను గురించి ఎటువంటి నిర్ణయాన్ని గాని సాధించడంజరగదు. ఈవిషయాన్ని భారత ప్రధాన మంత్రి చాలా స్పష్టంగా చెప్పారు. బంగ్లాదేశ్‌తో సంప్రదించకుండా, బంగ్లాదేశ్ నాయకుల ఆమోదముద్ర లేకుండా అటువంటి విషయాలలో నిర్ణయాలు జరగవు అని శ్రీమతి గాంధి ఖచ్చితంగా చెప్పారు. ఉపఖండంలో వాస్తవ పరిస్థితులను తెలిసి చెబుతున్న మాట అది. అయితే శ్రీ భుట్టో సిమ్లా మంతనాలకు ముందు బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించడం జరగదని అన్నట్లు రేడియో పాకిస్తాన్ తెలుపుతున్నది. బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించడము, గుర్తించకపోవడము—ఆయనకు సంబంధించిన విషయం — భారత దేశానికి సంబంధించినంతవరకు అదేశంతో ముడి ఉన్న ఏసమస్యలను శ్రీ భుట్టో అధినాయక సమావేశంలో ప్రస్తావించినా అక్కడ వాటిని గురించి నిర్ణయాలు జరగవు. బంగ్లాదేశ్‌తో సంప్రదించి, బంగ్లాదేశ్ నాయకుల ఆమోదం ఉంటేనే ఆసంగతులను గురించిన నిర్ణయాలు జరగడానికి వీలుకలుగుతుంది.

శ్రీ భుట్టో ఈ విషయాన్ని స్పష్టంగా గ్రహించడం అవసరం. అట్లా గ్రహించినప్పుడు ఈ అధినాయక సమావేశంలో భారత్, పాకిస్తాన్‌లకు సంబంధించిన సమస్యలు మాత్రమే ప్రసక్తం కావలసి ఉంటుందని స్పష్టపడుతుంది.

శ్రీ భుట్టో ఏ కారణం చేతనో ఉపఖండం సమస్యల విషయంలో ఖండ దృష్టి మాత్రమే ప్రదర్శిస్తున్నారు. ఉపఖండంలోని వాస్తవ పరిస్థితులను గుర్తించడానికి జంకుతున్నారు. ఇది ఉత్తమ రాజనీతి కాదు. భారత ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి—శ్రీమాన్ రాజాజీ అన్నట్లు—ఉపఖండంలో శాంతిసాధన విషయంలో పట్టుదలతోను, గాఢ శీలంతోను కృషి చేస్తున్నారు. ఇటువంటి భావంతోనే శ్రీ భుట్టో కూడా పనిచేయవలసి ఉంటుంది.

అయితే శ్రీ భుట్టో ఇంకా రాజకీయపు పెత్తుల పద్ధతిలోనే మాట్లాడుతున్నారుగాని, పాకిస్తాన్ శ్రేయస్సు దృష్ట్యా మాట్లాడుతున్నట్లు కన్పించడం లేదు. ఉపఖండంలోవాస్తవపరిస్థితి గురించి ఆ పరిస్థితి ప్రాతిపదికగా వ్యవహరించగలగడంలోనేఉపఖండం శ్రేయస్సు, ఉపఖండంలోని మూడు రాజ్యాల శ్రేయస్సు ఆధారపడిఉంది. ఈ శ్రేయస్సాధనకు భారతదేశం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది. నిర్యుద్ధసంధిని ప్రతిపాదిస్తున్నది. శ్రీ భుట్టో ఇటువంటి ఏర్పాటుకు అంగీకరిస్తే, అప్పుడు భారత ఉపఖండంలో శాంతి, సయోధ్య ఏర్పడి ఆకించిన ప్రజల అభ్యున్నతికి, దారిద్ర్య నిర్మూలనకు అవసరమైన కార్యక్రమాలను ఇప్పటికన్నా ఎక్కువ శక్తితో అమలు జరపడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇటువంటి అవకాశ సాధనను ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ఆలోచనలకు దిగినప్పుడు, ఆ తక్కిన సమస్యలకు పరిష్కారమార్గాలు విశదమై గోచరిస్తాయి.

రాజకీయ వ్యాఖ్యానం

సిమ్లా చర్చలు: శ్రీ భుట్టో వైఖరి

భారత్—పాకిస్తాన్ అధినాయక సమావేశానికి శ్రీమతి గాంధి సిమ్లాను ఎన్నుకోవడం చిరాకు కలిగించే కొన్ని అధికార లాంఛనాలను పాటించవలసిన అవసరం తప్పిపోయింది. మన దేశానికి మరో దేశాధిపతి వస్తే న్యూఢిల్లీలో విమానాశ్రయంలో ఆయన ముందు గౌరవ విన్యాసం జరిపించాలి. అధికార లాంఛనాలతో ఆయనకు స్వాగతం ఇవ్వడానికి విమానాశ్రయంలో దవుత్య ప్రతినిధివర్గం పెద్దలను సమావేశపరచాలి. ఇప్పుడు ఇటువంటి సమస్యలు వెక్కి వెళ్ళిపోయాయి. సమావేశ స్థలాన్ని వడ గాల్పులు వీస్తున్న న్యూఢిల్లీనుండి చల్లని సిమ్లాకు మార్చడంతో కొంతవరకు అనధికార దోరణిని ప్రవేశపెట్టడం సాధ్యం అవుతున్నది. అంతేగాకుండా—పాకిస్తానీ ప్రతినిధివర్గాన్ని దవుత్య వర్గాల ప్రభావానికి దూరంగా ఉంచడానికి ఇది సాయపడుతుంది. అదే ఢిల్లీలో అయితే— పాకిస్తానీ ప్రతినిధి వర్గంపై దవుత్య వర్గాల ప్రభావం తప్పకుండా పడుతుంది. సిమ్లాలో సమావేశం కావడానికి శ్రీ భుట్టో ఒప్పుకున్నారంటే—ఆయన కూడా అధికార లాంఛనాలను తప్పించుకోవాలని ఆశ్రుత పడుతున్నట్టు సూచిస్తున్నది.

లోగడ మురీలో భారత, పాకిస్తానీ దూతలనే అంగీకరింపబడ, శ్రీ భుట్టోచే ఆమోదింపబడిన ఎజెండాలో ఉన్న విషయాలపై శ్రీమతి గాంధి, శ్రీ భుట్టోల మధ్య చర్చలు జరుగుతాయి. పద్నాలుగు రోజుల యుద్ధం ముగిసిన వెంటనే భారత్ శాంతి సంభాషణలకు ప్రతిపాదన చేసింది. దాని పాకిస్తాను వోటమి, స్వతంత్ర బంగ్లాదేశ్ ఆవిర్భావంవల్ల తలెత్తిన కొత్త నిజాలను దృష్టిలో ఉంచుకుని, చర్చల పరిధిని వాటికి పరిమితం చేయడానికి శ్రీ భుట్టో అంగీకరిస్తారన్న నమ్మకం భారత్‌కు ఎప్పుడూ లేదు. భారత్—పాకిస్తాన్ సంబంధాల గురించి శ్రీ భుట్టో ఒకసారి ఒకలాగ, మరొకసారి మరొకలాగా మాట్లాడుతూ వచ్చారు. అందువల్ల ఇటువంటి భయానికి కారణం లేకపోలేదనిపించింది. ప్రాథమిక చర్చలు జరగాలని, సమస్యలను నిర్వచిస్తూ యుద్ధం ముగిసిన వెంటనే భారత్ శాంతి సంభాషణలకు ప్రతిపాదన చేసింది. దాని పాకిస్తాను వోటమి, స్వతంత్ర బంగ్లాదేశ్ ఆవిర్భావంవల్ల తలెత్తిన కొత్త నిజాలను దృష్టిలో ఉంచుకుని, చర్చల పరిధిని వాటికి పరిమితం చేయడానికి శ్రీ భుట్టో అంగీకరిస్తారన్న నమ్మకం భారత్‌కు ఎప్పుడూ లేదు. భారత్—పాకిస్తాన్ సంబంధాల గురించి శ్రీ భుట్టో ఒకసారి ఒకలాగ, మరొకసారి మరొకలాగా మాట్లాడుతూ వచ్చారు. అందువల్ల ఇటువంటి భయానికి కారణం లేకపోలేదనిపించింది. ప్రాథమిక చర్చలు జరగాలని, సమస్యలను నిర్వచిస్తూ

శ్రీ ఎన్. విశ్వం

ఆమోదకరమైన ఒక ఎజెండా తయారు కావాలని శ్రీమతి గాంధి పట్టుబట్టడం జరిగిందంటే—అందుకు ఈ అపనమ్మకమే కారణం. శ్రీమతి గాంధి భయం నిరాధారమైనదికాదు. ముర్రేలో అధినాయక సమావేశంలో చర్చించుకోవడానికి పాకిస్తానీ ప్రతినిధివర్గం ప్రాధాన్యత నిచ్చిన అంశాలు, భారత్ ప్రతిపాదించిన అంశాలు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. కాని పాకిస్తాను భీష్మించుకుని కూర్చుంటే ముర్రే సమావేశం కూడా విఫలమై పోతోందని శ్రీ భుట్టో వెంటనే గ్రహించారు. ఆయన ఎజెండాకు ఆమోదించుంటే, పరిస్థితి తాలూకు వత్తిడులకు ఆయన లొంగక తప్పలేదు. అయినప్పటికీ శ్రీ భుట్టోది చంచల స్వభావం కాబట్టి, ఆయన సిమ్లా సమావేశంలో అసాధ్యమైన కోర్కెలను కోరవచ్చునన్న భయం లేకపోలేదు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి న్యూఢిల్లీ సిద్ధంగా ఉన్నది. న్యూఢిల్లీ అనేక ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను రూపొందించింది. శ్రీమతి గాంధి అజాగ్రత్తగా లేరు.

* * *

అధినాయక సమావేశం ప్రారంభమయ్యేలోగా పాకిస్తాను బంగ్లాదేశ్‌కు గుర్తింపు నిస్తూ ప్రకటన చేస్తుందని న్యూఢిల్లీ ఆశించింది. శ్రీ భుట్టో బంగ్లాదేశ్ విషయంలో తాను అన్నది అప్పట్లు చేస్తానని నిరూపించుకుంటే అధినాయక చర్చలలో ఆయనకు ప్రయోజనం ఉంటుందని భావించడం జరిగింది. పశ్చిమ ఆసియా పర్యటనకు వెళ్లేముందు బంగ్లాదేశ్‌ను గుర్తించడం అనివార్యం అని శ్రీ భుట్టో ఒప్పుకున్నారు. గడచిన మూడు నెలల్లో పాకిస్తాను బంగ్లాదేశ్‌ను గుర్తించడానికిముందు షేక్ ముజీబ్ తనతో సమావేశం అయ్యేట్టుగా ఆయనను ఒప్పించడానికి శ్రీ భుట్టో అనేక విధాలుగా ప్రయత్నించారు. పాకిస్తాను మిత్ర రాజ్యాలు, ముఖ్యంగా ఇండోనేసియా ఈ విషయంలో చొరవ తీసుకున్నప్పటికీ ఆయన ప్రయత్నాలు విఫలమైనాయి. తాను షేక్‌ను ఎందుకు కలుసుకోవాలనుకుంటున్నదీ శ్రీ భుట్టో ఇటీవల ఒక ప్రకటనలో వివరించారు. అవిభక్త పాకిస్తాను ఆస్తులు, అప్పులను పంపిణీ చేసుకోవడం గురించి మాట్లాడుకునే ఉద్దేశంతో తాను షేక్‌ను కలుసుకోవాలనుకుంటున్నానని ఆయన చెప్పారు. ఇది పాకిస్తాను, బంగ్లాదేశ్‌లమధ్య [illegible] అని ఆయన చారు. బంగ్లాదేశ్ విస్తృత బరువుల క్రింద కలిగిపోతున్నదని, బంగ్లాదేశ్ విరిసిపోతుందని, కాబట్టి తాను గుర్తింపు ఇవ్వడం ఆలస్యం అయవచ్చునని పాకిస్తాను అధ్యక్షుడు పెట్టుకున్న భ్రమలను కూడా ఆయన పగొట్టినట్టు తెలుస్తున్నది. శ్రీ భుట్టోతో తక్షణ సమావేశానికి వచ్చిన ప్రతిపాదనలన్నిటినీ షేక్ ముజీబ్ తోసిపుచ్చారు. దీనితో బంగ్లాదేశ్‌ను గుర్తించడం తప్ప మరో మార్గం లేదని శ్రీ భుట్టోకు నమ్మకం కలిగివుండవచ్చును. ఇస్లామాబాదులో చర్చలు ఆశ్చర్యకరంగా ఇప్పుడు పాకిస్తానులో పున్న బెంగాలీ పౌరులను తమ దేశానికి తరలించాలని బంగ్లాదేశ్ పట్టుబట్టినా శ్రీ భుట్టో అశ్చర్యపోనక్కరలేదు.

సిమ్లాలో జరిగే చర్చలకు విపరీతమైన ఆశలపెట్టుకోవద్దని శ్రీ భుట్టో తన ప్రజలను హెచ్చరించారు. ఇందుకు భిన్నంగా ఇంతవరకు శ్రీమతి గాంధి అనుసరించిన వైఖరి ఇంతకన్నా బాగా నిర్మాణాత్మకమైనదిగా ఉన్నది. 1947 వ సంవత్సరంనుండి రెండు పొరుగు రాజ్యాలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనడానికి అధినాయక సమావేశం ఒక అవకాశం అని న్యూఢిలీ భావిస్తున్నది. సుస్థిరమైన శాంతిని నెలకొల్పు కోవాలన్న భారత్ లక్ష్యం. అందువల్ల కాశ్మీర్ సమస్య పరిష్కారానికి భారత్ అత్యధిక ప్రాధాన్యత ఇవ్వకుండా ఉండగోదు. కాశ్మీరు వ్యవహారంలో పాకిస్తాను భారతదేశంతో రాజకీయంగా, సైనికంగా తలపడటం మానివేసినప్పుడు సమగ్రమైన సుస్థిరమైన శాంతి సాధ్యమని శ్రీమతి గాంధి భావిస్తున్నారు. [illegible] సాధించడానికి భారత ప్రజలు సిద్ధంగా [illegible]రు.

భారత్ యుద్ధంలో తాను గెలుపొందిన హోదాలో కాని, ఆయుధాల ఆర్థికబలంలో తనకు అధిక్యత ఉన్నట్టుగాని పాకిస్తానుతో వ్యవహరించదని ఆమె ప్రాగ్‌లో పునరుద్ఘాటించారు. ఇస్లామాబాదుకు ఎప్పుడు కావలసుకుంటే అప్పుడు బల ప్రయోగంద్వారా కాశ్మీరు సమస్యను పరిష్కరించుకునే స్వేచ్ఛ ఉన్నదని పాకిస్తాను వాదిస్తున్నది. సమంజసమైన ప్రతిపాదన కాదని భారత్ భావిస్తున్నది. ఈ కారణం వల్లనే భారత్ యుద్ధ ఖైదీల విడుదల ఆక్రమిత ప్రాంతం ఇచ్చివేయడం వంటి సమస్యలను అంత ప్రధానమైనవిగా భావించడం లేదు. శాశ్వతమైన శాంతికి శ్రీ భుట్టో వాగ్దానం ఇస్తే వీటన్నిటిని పరిష్కరించుకోవచ్చును.

సిమ్లా సమావేశంలో శ్రీమతి గాంధి దృఢంగా వ్యవహరిస్తారని, అయితే అమెదౌదార్యాన్ని చూపిస్తారని భారతీయ నాయకులు, ఇటీవల చేసిన ప్రకటనలను ఉపఖండంలో మరోసారి యుద్ధం జరుగకుండా నిరోధించాలని భారత్ కోరుకొంటున్న దృష్ట్యా పరిశీలించవలసి ఉన్నది. భారత్ పాకిస్తానుతో శాంతిని కాంక్షిస్తున్నప్పటికీ, మొదట జాతీయ భద్రతకే తొలి ప్రాధాన్యం ఇస్తుంది. ప్రాదేశిక సమగ్రతపై దేర సారాలకు దిగవదానికి ఏ ప్రభుత్వమూ ఒప్పుకోదు. పాకిస్తాను భారతదేశంతో తలపడే ఏ విధానాన్ని పదవి పెట్టడానికి నిరాకరించడం వల్ల అధినాయక సమావేశం విఫలమైతే భారత్ అందుకు చింతించక్కరలేదు. శ్రీ భుట్టో తాను సుస్థిరమైన శాంతిని కాంక్షిస్తున్నట్టు గట్టి నిదర్శనాన్ని చూపించగలిగితే భారత్ యుద్ధవిరమణ రేఖలో సర్దుబాట్లు, ఆక్రమిత ప్రాంతం అప్పగింత, సంబంధాలను బాగుచేసుకోవడానికి సంబంధించిన తదితర విషయాలలో ఎంతదూరానికి వెళ్లగలిగితే అంత దూరానికి వెళ్లడానికి భారత్ స్థిరపడి ఉన్నది.

ఇటీవలి మాసాలలో భారత్ విశాల దృక్పథంతో కూడిన తన వైఖరిని తగినంతగా నిరూపించుకున్నది. శ్రీ భుట్టో ఎలా కదిలినా ప్రభుత్వ ప్రతినిధులు జవాబివ్వకుండా ఊరుకున్నారు. పాకిస్తాను అధ్యక్షుడు శ్రీమతి గాంధిపై నిందా పూర్వకమైన వ్యక్తిగతమైన విమర్శలు చేసినప్పుడు న్యూఢిల్లీ కావాలని నిగ్రహాన్ని చూపించింది. శ్రీ భుట్టో దోరణికి భిన్నంగా శ్రీమతిగాంధి భారత్—పాకిస్తాను సంబంధాలపై ఇటీవలి చేసిన ప్రకటనలలో పాకిస్తాను ప్రజల శ్రేయస్సు పట్ల తన ఆందోళనను ప్రకటించారు. భారతదేశంలో సుస్థిరమైన సంబంధాల ఆవశ్యకతను గురించి తన దేశంలోని ప్రజలకు తెలియచెప్పవలసిన అవసరమని శ్రీ భుట్టో భావించలేదు. దీనికి తోడు ఆయన వెంటనే తిరిగి మరుకుగా పనిచేయాలని సూచిస్తున్నారు. తన భారత వ్యతిరేక విధానాలకు అంతర్జాతీయ మద్దతు ఉన్నదనే అభిప్రాయాన్ని ఆయన కలిగిస్తున్నారు.

* * *

సిమ్లాలో శ్రీ భుట్టోచేత బలవంతంగా ఒక వప్పందం మీద సంతకంచేయించాలన్న ఉద్దేశం భారత్‌కు లేదు. ఆయన సిమ్లా చర్చల మీద మరీ ఎక్కువ ఆశలు పెట్టుకోవద్దని తన ప్రజలను హెచ్చరించారు. అయితే దవుత్య సంబంధాల పునరుద్ధరణకు తాను సుముఖంగా ఉన్నట్టు ఆయన మాట్లాడుతున్నారు. దవుత్య సంబంధాలను తెగతెంపులు చేసుకున్నది పాకిస్తానే అన్న విషయాన్ని ఆయన మరిచిపోయినట్టు కనిపిస్తున్నది. దవుత్య సంబంధాలను పునరుద్ధరించుకోవడం వల్ల ఆయన భారత్‌కు చేస్తున్న ఉపకారం ఏమీలేదు. 1965వ సంవత్సరం నుండి ఉభయ దేశాల మధ్య సమాచార సౌకర్యాలు వాణిజ్య మార్గాలు బంద్ అయినాయి. వాటిని తెరిచి నెలకొల్పడంలో శ్రీ భుట్టోకున్న అడ్డుని న్యూఢిల్లీ పంచుకుంటున్నది. కాని భారత్—పాకిస్తానీ సంబంధాలలోని ఈ అంశాలు అవి ఎంత ముఖ్యమైనవి అయినా సరే, శాశ్వతమైన శాంతి తర్వాతే. ఈ పరిస్థితులలో అధినాయక సమావేశం పట్ల పైకి సామరస్య పూర్వకమైన వైఖరిని అనుసరించి భారత ప్రజలపై సదభిప్రాయాన్ని కలిగించడం శ్రీ భుట్టోకు సాధ్యం కాదు. తాను బలమైన స్థానంలో ఉండి, శ్రీమతి గాంధిలో చర్చలు జరుపవన్నట్టుగా తన ప్రజలలో అభిప్రాయాన్ని కలిగించాలనుకుంటున్నట్టు ఆయన ఇటీవలి ప్రసంగాలు సూచిస్తున్నాయి.

అసలు విషయం ఏమిటంటే—కాశ్మీరు సమస్య మొత్తం పరిష్కారానికి పాకిస్తాను వాగ్దానం ఇవ్వాలి. అధినాయక సమావేశం యొక్క విజయం ఈ అంశంపై ఆధారపడిఉన్నది. సాంకేతికంగా పాకిస్తానును తనతో సమాన స్థాయిలో చూడవలసిన నైతిక ధర్మం భారత్‌కు లేదని ఒక ప్రఖ్యాత అంతర్జాతీయన్యాయవేత్త సూచించారు. పాకిస్తాను రెండుగా విడిపోయింది. కొత్తరాజ్యం బంగ్లాదేశ్ అవతరించింది. అందువల్ల పాకిస్తాను ఇప్పుడు న్యాయరీత్యా గుర్తింపబడిన రాజ్యం కాదు. భారత్, వెనుకటి పాకిస్తానుల మధ్య జరిగిన వాగ్దానాలు, ఒప్పందాలు ఇప్పుడు చెల్లవు. బాంగ్లాదేశ్ పోగా మిగిలివున్న పాకిస్తాను ఒక దేశంతో కొత్త ఒప్పందాలు చర్చలు జరుపుకోవడానికి ముందు ఆ మిగిలి ఉన్న పాకిస్తానును రాజ్యాలు గుర్తించవలసి ఉన్నది. ఇటువంటి న్యాయ సంబంధమైన లాంఛనాల కోసం పట్టుబట్టకుండా చర్చలు జరుపడానికి భారత్ సిద్ధపడినందుకు శ్రీ భుట్టో తనను తాను అభినందించుకోవాలి.

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

నెల్లూరు జిల్లాలో 11 స్కూళ్ల కొనసాగింపు

జిల్లాపరిషత్ అధ్యక్షునికి ముఖ్యమంత్రి సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26: నెల్లూరు జిల్లాలో నిధుల కొరత వల్ల మూసివేయనిర్ణయించిన 11 స్కూళ్ళను కొనసాగించవలసిందని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న నెల్లూరు జిల్లా పరిషత్ అధ్యక్షునికి సలహా యిచ్చారు.

నిన్న ఒక ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రిని కలుసుకుని, అప్పటికొందు స్కూళ్ళకు సహాయం నందజూరు చేయవలసిందని విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి, శాసన సభ్యుడు శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి, శాసన మండలి సభ్యుడు శ్రీ జి. రామచంద్రారెడ్డి, శాసన సభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి ఈ ప్రతినిధివర్గంలో వున్నారు.

వీరు విద్యామంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తిని, విద్యాశాఖ కార్యదర్శిని కలుసుకుని పరిస్థితి తెలియ జేశారు.

నారు చెప్పింది ముఖ్యమంత్రి పోర్పుగా విన్నారని, నివయం సుముఖంగా పరిశీలిస్తున్నామని హామీ యిచ్చారని తెలుస్తున్నది.

పాక్ సైన్యాన్ని తగ్గించేదిలేదు

(1 వ పేజీ తరువాయి)

దాన్ని పొందడానికి రాగలవని కూడా ఆయన అన్నారు.

సిమ్లా చర్చలకు భారత్ ముందు షరతు లేవీ విధించలేదని, భారత్ కోర్కె లేవైనా వుంటే, వాటి అర్హతలను బట్టి పరిశీలించడం జరుగుతుందని భుట్టో అన్నారు.

భారత—పాకిస్తాన్‌ల మధ్య దవుత్యసంబంధాల పునరుద్ధరణపై సిమ్లా సభలో నిర్ణయం తీసుకోవడం జరగవచ్చునని ఆయన సూచించారు.

జులైలో ముజిబ్—భుట్టో సమావేశావకాశాలు

బంగ్లాదేశ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహ్మాన్‌తో సమావేశం ఏర్పాటుకు తాను ప్రయత్నిస్తున్నట్లు శ్రీ భుట్టో వెల్లడిస్తూ జులై మధ్యలోగాని, చివరలోగాని అది జరగవచ్చునని సూచించారు.

ముజిబ్‌ను కలుసుకోవాలనుకు డాకా వెళ్లడానికి తాను సిద్ధంగా వున్నానని ఆయన అన్నారు.

షేక్‌ముజిబ్ పాకిస్తాన్ రాలేక పోతే, భారత్‌లో తప్ప ఎక్కడైనా ఆయనను కలుసుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన చెప్పారు. ఉభయదేశాలమధ్య భవిష్యత్ సంబంధాలను గురించి సమావేశంలో తాను చర్చించగలనని ఆయన తెల్పారు.

తమ సమావేశానికి ముందు బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించాలని షరతు విధిస్తూ షేక్ ముజిబ్ అనుసరించిన కఠిన వైఖరిపట్ల శ్రీ భుట్టో విచారం వ్యక్తంచేశారు.

ఇది సహేతుకం కాదు. ఇది ఎవరి ప్రతిష్టకు సంబంధించినది కాదు. మన ప్రజలు వారి భవితవ్యానికి సంబంధించినది అని ఆయన అన్నారు.

రాయలసీమ అభివృద్ధికి ఇతోధికంగా నిధులు

ముఖ్యమంత్రి హామీ: కేంద్రంపై ఒత్తిడి తీసుకురాగలమని ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 26:

రాష్ట్రంలోని రాయలసీమ తదితర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తగినన్ని నిధులు అందజేయవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని తాను ఒత్తిడి చేయగలనని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు.

రాయలసీమ అభివృద్ధికి సాధ్యమైనంత సహాయం అందజేయగలమని ఆయనహామీ యిచ్చారు.

కొత్తగా ఏర్పడిన రాయలసీమ ప్రణాళిక అభివృద్ధి సంఘం కార్యవర్గ సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తూ ఈ సంఘం చేసే సిఫారసులను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని హామీ యిచ్చారు.

ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య ఈ కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలో పరిశ్రమలను సక్రమంగా విస్తరించజేయాలని, రాయలసీమలో కొన్ని పరిశ్రమలు స్థాపించబడతాయని కూడా ఆయన హామీ యిచ్చారు. రాయలసీమలో నీటివనరుల తగినంతగా లేనందువల్ల, అక్కడ కరువు నివారణకు పరిశ్రమలను అభివృద్ధి చేయడమే ఏకైక మార్గమని ముఖ్యమంత్రి అన్నారు.

సభాధ్యక్షుడు శ్రీ వెంకటసుబ్బయ్య తమ స్వాగతోపన్యాసంలో ఇలా చెప్పారు.

"గతంలో ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల నాయకుల మధ్య 'శ్రీబాగ్ ఒడంబడిక కుదిరింది. రాయలసీమలో నీటి పారుదల, పరిశ్రమలు మొదలైన రంగాలలో అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని ఒడంబడికలో పేర్కొనబడింది.

ఒడంబడికలో ఇవ్వబడిన హామీని తప్పకుండా అమలు పరచాలని కోరుతున్నాను. ఇరిగేషన్ కార్యక్రమాలను అభివృద్ధిపరచాలి. రాయలసీమ అభివృద్ధికి కృష్ణానదీ జలాలలో తగిన వాటా ఇవ్వాలని కూడా కోరుతున్నాము.

మిట్ట కందాల నుంచి పెన్నా నది వేసిన, నీటిని మళ్లించాలి. దీనివలన కర్నూలు కడప జిల్లాలలో ఆరు లక్షల ఎకరాలు సాగులోకి రాగలవు.

ఆర్థిక సహాయం కోసం ప్రపంచబ్యాంకు ఎఫ్. ఎ. సి., ఇతర ఆర్థిక సహాయసంస్థలతో సంప్రతించాలి. ఈ నిధుల సమస్యను పరిష్కరించక పోతే రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందదు. ఇక్కడ దుర్భిక్ష పరిస్థితి తొంగిపోదు."

—:o:—

కోయంబత్తూరు, జూన్ 26: విద్యార్థుల రంగంలో ప్రవేశించడంతో కోయంబత్తూరు జిల్లా రైతుల ఆందోళన మాతవ పంథా త్రొక్కింది.

విద్యార్థుల ప్రతినిధివర్గం జిల్లా కలెక్టరు శ్రీ శివకుమార్‌ను కలుసుకుని రైతుల ఆందోళన సందర్భంగా అరెస్టు చేసిన 29 మంది విద్యార్థులను తక్షణం విడుదల చేయాలని కోరుతూ, ఒక వినతి పత్రం సమర్పించింది.

వివిధ సమస్యలపై స్వతంత్రపార్టీ అభిప్రాయాలు

జాతీయ మండలి ఆమోదం

మద్రాసు, జూన్ 26: స్వతంత్రపార్టీ అధ్యక్షుడవడానికి రాజీనామా చేసిన శ్రీ పి. ఎస్. ఎస్. పటేల్ స్థానే నిన్న పార్టీ విధాన నిర్ణాయక సంఘం అయిన జాతీయ మండలి శ్రీ పీలూమోడి, (ఎం.పి.)ని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది. అంటే పార్టీ ఉపాధ్యక్షుడవడానికి రాజీనామా చేసిన శ్రీ ఎస్. దండేకర్ స్థానే మరొకరిని ఆ పదవికి ఎన్నుకొనటం జాతీయ మండలి వాయిదా వేసింది.

పార్టీ జాతీయ మండలి మొన్న ఇక్కడ రెండు రోజుల సమావేశాన్ని నిర్వహించింది.

శ్రీ పటేల్, శ్రీ దండేకర్ ఇరువురూ ఆ తరువాత పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

తాము చేసిన యీ రాజీనామా హఠాత్తుగా జరిగినదేగా కాదని విలేకరులకు శ్రీ పటేల్ తెలియజేశారు.

ఎవరో యింకా తక్కువ వయస్సు గల యువకులు అధ్యక్షులు కావటం పార్టీకి అవశ్యకం అనీ, పార్టీ కార్యకలాపాలకు వారు ఎక్కువ కాలం వినియోగించుటకు వీలవుతుందనీ, అభిప్రాయపడినామనీ, రాజీనామా ప్రకటించి జాతీయమండలి బొంబాయి సమావేశంలో తాము ప్రస్తావించి వున్నామని చెప్పార

భీమవరం—హైదరాబాద్ పగలు ఎక్స్‌ప్రెస్ బస్సు

భీమవరం, జూన్ 26: భీమవరం నుండి హైదరాబాద్‌కు పగలు సరాసరి ఎక్స్‌ప్రెస్ బస్సును రోడ్డు రవాణా సంస్థవారు నడుపుతున్నారు.

మొదటి బస్సు ప్రయాణానికి పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరిబాబీనీడు ప్రారంభోత్సవం జరిపారు. సభకు ఆర్. టి. సి. డివిజనల్ కంట్రోలరు శ్రీ పి. రామకృష్ణరావు అధ్యక్షత వహించారు.

భీమవరం డిపో మేనేజరు శ్రీ షేక్‌జహీరుద్దీన్ సందర్భ పరిచయ చేశారు.

భీమవరంలో పగలు 1.30 గంటలకు బయలుదేరి రాత్రి 11 గంటలకు బస్సు హైదరాబాద్ చేరుతుంది. హైదరాబాద్‌లో ఉదయం ఆరు గంటలకు బయలుదేరి సాయంత్రం 3.30 గంటలకు భీమవరం చేరుతుంది.

భీమవరం నుండి హైదరాబాద్‌కు బస్సు చార్జీ రు. 19.20. (స్వ.వి.)

బలహీన వర్గాలకు పూర్తిగా మద్దతు

దేశీయాంగశాఖ కార్యదర్శి సూచన

కలకత్తా, జూన్ 25: ప్రభుత్వం విడ్డ్ అధికారం వినియోగించి, బలహీన వర్గాలవారికి మద్దతుగా, పూర్తిగా తన శక్తియుక్తులను వినియోగించాలని, కేంద్ర దేశీయాంగ శాఖ కార్యదర్శి శ్రీ గోవిందనారాయణ్ నిన్న యిక్కడ సూచించారు.

పశ్చిమ బెంగాల్, బిహారు, ఒరిస్సా, అస్సాం రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, హోం కార్యదర్శులు, ఉన్నత పోలీసు అధికారుల రెండు రోజుల సమావేశం ముగిసిన మీదట విలేకరుల గోష్ఠిలో ఆయన పై విధంగా సూచించారు.

శాంతి భద్రతల పరిరక్షణ, మతోన్మాద శక్తుల విరోధం గురించి పై అధికారుల సమావేశం జరిగింది.

సి. పి. అగ్రికల్చరల్ యూనివర్శిటీ
ఎస్. వి. అగ్రికల్చరల్ కాలేజి,
తిరుపతి.

Roc. No Acad. IV/6050/71
dt. 21—6—1972

వేలము నోటీసు

ఈ కాలేజికి చెందియుండూ పనికిరాకయున్న ట్రాక్టర్ బస్సులు విభాగముల యొక్క బహిరంగ వేలము కాలేజి ఆవరణలో తేదీ 13—7—1972 మ. 3 గంటలకు జరుపబడును. ఈ వేలమునందు పాల్గొనదలచిన పాటదారులు, యిందుకు సంబంధించిన పూర్తి వివరములను ఈ కాలేజియొక్క అసిస్టెంట్ ప్రొఫెసర్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) వారినుండి తేది 10—7—1972 లోగా పొందవచ్చును.

ప్రిన్సిపాల్,
ఎస్. వి. అగ్రికల్చరల్ కాలేజి, తిరుపతి.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ
తిరుపతి

అ. పోలి వెంకటకృష్ణయ్య పీఠమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్విపార్శ్వ అనుమతియొక్క సుమారు రు. 1000 (లాభ) నిలువ నిండిపోవ్ వారిచే పైసలు (ఫిజికల్, కెమ్యురల్, సోషియల్ లేక సెక్షిక్ల్ (బాంచిల్) యందు ప్రవేశదరణ పొందిన ఉత్తమ తెలుగు రచయితకు 1972 డిసెంబరు తరువాత బహుకరింపబడును. ఇందులో పాల్గొనదలచిన రచయితలు తాము ప్రచురించిన పుస్తకములయొక్క కాపీలను లేక వ్రాత ప్రతులను రిజిస్ట్రారు వారికి 1972 డిసెంబరు 31 తేదీలోగా చేరునట్లు పంపగోరడమైనది. మరియు సదరు అవార్డు యొక్క షరతులను కూడా సంతృప్తి పరుచ గోరడమైనది.

ఇందుకు కావలసిన వివరములు పొందగోరువారు రిజిస్ట్రారు నుండి తేది 30 జూలై 1972 నాడు లేక అంతకు ముందుగా, పొందగోరడమైనది.

ఎం. శే. రామకృష్ణన్, రిజిస్ట్రారు.



తమిళనాడులోని త్రివెల్లూరులో హిందూస్తాన్ మోటార్సు కార్యాలయ భవనం, మట్టితో పరికరాల కర్మాగారం భవనాల బాహ్యదృశ్యం.

మట్టితవ్వకం యంత్ర పరికరాల ఉత్పత్తి

హిందూస్తాన్ మోటార్సు తిరువెల్లూరు కర్మాగారం కార్యక్రమం

మద్రాస్, జూన్ 24: కార్లు, ట్రక్కులు పవర్‌హౌస్ (విద్యుత్), పోర్టు, స్టీలు కాస్టింగులు ఉత్పత్తి చేసే హిందూస్తాన్ మోటార్సు లిమిటెడ్ రియర్ డంప్ ట్రక్కు, ఫ్రంట్ ఎండ్ లోడరు, వ్రాలరు ట్రాక్టరు, స్క్రేపరూ ఉత్పత్తికి కర్మాగారం స్థాపన ద్వారా తమ ఉత్పత్తి కార్యక్రమంలో వైవిధ్యము సాధించనున్నారు.

అమెరికన్ కంపెనీ జనరల్ మోటార్సు కార్పొరేషన్ సహకారంతో మద్రాస్‌కు 45 కిలోమీటర్లలోని తిరువెల్లూరులో ఈ కర్మాగారం ఏర్పాటు చేయబడింది. ఈ కర్మాగారం జనరల్ మోటార్సు స్కాటిష్ సబ్సిడియరీం ద్వారా పర్యవేక్షించబడుతున్నది. మట్టి త్రవ్వకం యంత్రాల ఉత్పత్తి రంగంలో స్థిరపడిన జనరల్ మోటార్సుకు అమెరికా, యు. కె., యూరప్, ఆస్ట్రేలియా, దక్షిణ ఆఫ్రికాలలో కర్మాగారాలు వున్నాయి.

1970 అక్టోబరులో కర్మాగారం నిర్మాణం ప్రారంభం అయింది, 1971 ఆఖరుకు నిర్మాణం మొదటి దశ పూర్తి అయింది. ప్రస్తుతం కర్మాగారం 9900 చదరపు మీటర్ల విస్తీర్ణం లవరించి వుంది. దీనికి తోడు విద్యుత్ కేంద్రం, డెయింటోషిప్, కార్యాలయం, కాంటీన్, సెక్యూరిటీ బారెక్సు లాంటి వివిధ సేవలకు భవనాలున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం తమిళనాడు ప్రభుత్వం కేటాయించిన 400 ఎకరాల స్థలంలో కర్మాగారం అభివృద్ధి చేయబడుతోంది. ఇందులో చాలా భాగం స్థలం హిందూస్థాన్ మోటార్సు స్వీకరణం చేసుకున్నది. మొదటి దశలో రు.2.5 కోట్లు పెట్టుబడి అవసరం అయిన ఈ కర్మాగారమునకు కావలసిన పరికరాలకు విదేశీ ద్రవ్యావసరం ఏమీ లేదు.

మొదటి దశలో ఈ కర్మాగారంలో 120 టియరు డంప్ ట్రక్కులు, ఫ్రంటు ఎండ్ లోడర్లు తయారు అవుతాయి. క్రమంగా ఉత్పత్తి సంవత్సరానికి 600 యూనిట్లకు పెరుగుతుంది. కర్మాగారం పూర్తిగా అభివృద్ధి అయినప్పుడు పెట్టుబడి రు. 15 కోట్ల వరకు వుంటుంది. ఫాక్టరీకి ప్రక్కగా నివాసవాడ కూడా అభివృద్ధి చేయబడుతుంది. ప్రస్తుతం ఒక షిఫ్టు పద్ధతిలో టియరు డంప్ ట్రక్కులు, ఫ్రంట్ ఎండ్ లోడర్లు 120 ఉత్పత్తి చేయడానికి 175 మంది పని చేస్తున్నారు. నిర్మాణం పూర్తి అయినప్పుడు కర్మాగారం విస్తీర్ణం 3600 చదరపు మీటర్లు వుంటుంది.

దేశంలో ఇటీవలనే ప్రారంభం అయిన మట్టి త్రవ్వకం యంత్ర ఉత్పత్తి రంగంలో భారతీయ ఇంజినీర్లకు శిక్షణ ఇచ్చేందుకు తమ సాంకేతిక నైపుణ్యాన్ని నేర్పేందుకు తిరువెల్లూరు కర్మాగారంలో వివిధ సాంకేతిక నిపుణులు అనేకమంది పని చేస్తున్నారు. దీనికి తోడు ఇంగ్లండు, అమెరికాలలోని జనరల్ మోటార్సు కర్మాగారాలలో ఇంజినీర్లకు శిక్షణ ఏర్పాట్లు కూడా వున్నాయి.

ఈ కర్మాగారంలో తయారు అయిన ఓలెక్సు—ఆర్—25 డంపర్ మొదటి జట్టులో దేశీయ వస్తువుల పాలు 70 శాతం వరకు వుంది. ఈ కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే సర్వవస్తువులలో దేశీయ వస్తువుల పాలు ఎక్కువగా వుంటూ అమూల్యమైన విదేశీ ద్రవ్యం జాగా కలిగివస్తుంది.

ఇక్కడ ఉత్పత్తి అయిన 8 యంత్రాలు నిర్ణీత కాలంలో బియాస్ ప్రాజెక్టు కు పంపబడుతూ చేయబడినాయి. దేశంలో మట్టి త్రవ్వకం యంత్రాలకు గిరాకీ ఎక్కువగా వుంది. ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రవేటు సంస్థల నుండి వంద యూనిట్లకు ఆర్డరు చేతిలో వున్నాయి. ఇదేగాక తయారైన వస్తువులు ఎగుమతి చూస్తు యూరప్ దేశాలలో మంచి అవకాశాలు వున్నాయి అమెరికా, ఇంగ్లండ్‌లోని జనరల్ మోటార్సు కర్మాగారాలకు కొన్ని విభాగాలన ఉత్పత్తి చేయాలనే యోచన కూడా వుంది.

1974 లేదా 75 అంతానికి మొదటి దశ లక్ష్యం సంవత్సరానికి 240 ట్రక్కుల ఉత్పత్తి సాధ్యం అవుతుందని శుక్రవారంనాడు కర్మాగారాన్ని సందర్శించిన పత్రికా ప్రతినిధులతో హిందూస్తాన్ మోటార్సు ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. దాస్ ఐ. సి. ఎస్ తెల్పారు చెప్పారు. కర్మాగారం నిర్మాణం 1975 లేదా 1976 కు పూర్తి అవుతుందని, అప్పుడు సంవత్సరానికి 600 వాహనాలు ఉత్పత్తి అవుతాయని ఆయన తెలియజేశారు. ఉత్పత్తి పూర్తిగా జరిగినప్పుడు సిబ్బంది 500 వరకు వుండగలదని ఆయన అన్నారు. దేశంలో గిరాకీ ఎక్కువగా వుంటున్న ఇతర రకం మట్టి త్రవ్వకం యంత్రాల ఉత్పత్తికి ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని అనుసరించడానికి కృషి జరుగుతుందని శ్రీ దాస్ తెలియజేశారు. ఉత్తర పారా కర్మాగారం నుండి విభాగాల సరఫరా పుష్కలంగా వుండగలదని, అందువలన మూడవసాలలో ఈ కర్మాగారం పటిష్టం కాగలదని ఆయన చెప్పారు.

కర్మాగారం నిర్వాహకులలో ఒకరైన శ్రీ ఎ. ఎస్. వాక్‌లియాడ్ మాట్లాడుతూ పోలండుకు 80 ట్రక్కుల ఎగుమతికి రాయబారాలు నడుస్తున్నాయని, యుగోస్లావియాకు కూడా ఎగుమతి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని తెలియజేశారు. ట్రక్కుకు వాడే 20 విభాగాలు దేశంలో వర్తకుల నుండే సేకరించబడుతున్నవనీ, వీటిని స్కాట్‌లాండ్‌లోని జనరల్ మోటార్సుకు పన్నులు చేయవచ్చని ఆయన చెప్పారు.

ఖారత్ ఎర్తుమూవర్సుకు దీనికి స్పైజలో లేదా అన్ని ఉత్పత్తి ప్రదేశాలలో లేదా రేవులు, నావాలకు గిరాకీ వున్నందున ఈ రెంటి మధ్య పోటీకి అవకాశం లేదని, ప్రశ్నలకు సమాధానంగా శ్రీయుతులు దాస్, వాక్‌లియాడ్‌లు చెప్పారు. ముడి వస్తువులు, సాంకేతిక సిబ్బంది సమస్యల పరిష్కారమునకు కొంతకాలం తీసుకుంటుందని వారు అన్నారు. 800 టన్నుల ఉక్కు అవసరం కాగా 50 టన్నులు మాత్రం పన్నులు అవుతున్నదనీ, భాడితీయ సిబ్బంది మద్రాస్‌లోను, స్కాట్‌లాండ్‌లోను శిక్షణ పొందుతున్నారని చెప్పారు. కనీసం దేశంలోని 120 లక్షుపరిశ్రమలు ఈ కర్మాగారానికి విభాగాలను పన్నులు చేసే స్థితిలో వున్నాయనీ, క్రమేణా విభాగాలు తమిళనాడు నుండి సేకరించడం లేదా త్రివెల్లూరులోనే ఉత్పత్తి చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. త్రివెల్లూరులో తయారైన వాహనం ఖరీదు బ్రిటన్, అమెరికాలలో ఉత్పత్తి అయిన యంత్రం ఖరీదుకు రెట్టింపు వుంటుందనీ, పన్నులు పన్నులు, దిగుమతి సుంకాలం ఇందుకు కారణమని వారు చెప్పారు.

వ్యవసాయం పట్ల ప్రభుత్వం చిన్నచూపు

ఇరిగేషన్ కమిషన్‌కు శ్రీ కొమ్మారెడ్డి సాక్ష్యం

(వ్యవసాయ నివేదిక)

ఏలూరు, జూన్ 26: ఏదన్నా ఒక పరిశ్రమ పెట్టవలసి, అనేక వేయి రూపాయల పెట్టుబడి చూపితే, ప్రభుత్వం, బ్యాంకులు అంతకు పదిరెట్లు ఇంకా ఎక్కువగా ఋణం యిస్తాయి కాని, రైతులున్న నాల్గు వేల ఖరీదుచేసే ఎకరం సైన, సహకార బ్యాంకు రైతు రు. 300 లు, భూమిగల బ్యాంకులు రు. 1000 కన్న ఋణం యివ్వవు. ఈ వ్యత్యాసమెందుకుండాలి. నష్టం వచ్చి మూలపడిన పరిశ్రమలను, అందున్న కార్మికులను ఉపాధి కల్గించే నిమిత్తం ప్రభుత్వం తీసికొనవలసివుంటుంది. కాని నష్టం వచ్చి వ్యవసాయం చేసికోలేని రైతుల అదేగతి. అందుకే ప్రభుత్వం ఎట్టి సహాయమూ చేయాలి. వ్యవసాయం, పరిశ్రమల పట్ల ఈ వ్యత్యాసం పోవాలి. అని రాష్ట్ర ఇరిగేషన్ పరిశ్రమ సంఘం సాక్ష్యమిస్తూ శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ (పశ్చిమగోదావరి జిల్లా) అన్నారు. కమిటీ తరపున అధ్యక్షులు శ్రీ జె. ఎల్. అనంతరాయుడు శ్రీ ఎ. సి. రంగనాథం శ్రీ ఎల్. వెంకటరత్నంలు వచ్చారు. విచారణ సందర్భంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. గోవిందరాజన్ జిల్లా రెవిన్యూ ఆఫీసర్, సాంప్రదాయపరమైన పథక నిర్వహణాధికారి మొదలైన వారున్నారు. బిల్డింగ్ కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఎట్టి వెంకటు పశ్చిమగోదావరి సాక్ష్యమిస్తూ ఈజిల్లాలో ముఖ్యంగా ఏలూరు కాల్వ క్రింద భూములు వ్యవసాయ పరిస్థితి గత 10 సంవత్సరములలోనూ దిగజారి పోయిందని కాలువ ద్వారా నీరు సరిగా సరఫరా కానందున అధికారులు కాలువల విషయంలో శ్రద్ధ వహించనందున పంటలు తగ్గి పోతున్నాయన్నారు. ఈ ప్రాంతంలో 2 వ పంట వండించే విస్తీర్ణమంతా 10 వ కాంటూర్ క్రింద ఉన్నది కనుక ఏలూరు కాలువ నుండి దాదాపు పూడి వాస్కీపు వద్ద నుండి ఒక ప్రత్యేక ఏల్లకాలువ ద్వారా దానిని 12 వ కాంటూరు వరకు ప్రవహింపజేస్తే, రెండవ పంట వండించే భూములకు నీరు బాగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నదని, సుమారు 20 ఏండ్ల క్రిందట ఈ పథకానికి అంచనాలు అన్నీ తయారు చేసికూడా, ద్రవ్యాభావం చేత నిర్వహించలేదని అన్నారు.

నీటి తీర్వా పెంచే విషయంలో, రైతులు యిప్పటికే చాలా అప్పులలో మునిగి పన్నులు కూడా చెల్లించలేని స్థితిలో ఉన్నారనీ సహకార సంఘాల అప్పులు చాలా బకాయిలున్నవనీ, వారి తెలివి, మంచితనం తమ శాఖ అధికారులు బట్టి చేసి వస్తుంటే, అవి విడిపించుకోలేక అలాగే వుండిపోతున్నాయనీ రైతు పరిస్థితి మెరుగు పడిన తర్వాత నీటితీర్వా హెచ్చింపు విషయం ఆలోచించవచ్చునని అన్నారు.

మొదటగా సమితి అధ్యక్షులు శ్రీ గారపాటి చిన్నకృష్ణయ్య సాక్ష్యమిస్తూ, కృష్ణా—ఏలూరు కాలువనుండి గోదావరి—ఏలూరు కాలువ చివరి భాగంలో ఉన్న భూములకు ద్వారా పంటకాలంలో నీరు సరఫరా చేయడం వల్ల ప్రశ్న— ఏలూరు కాలువ క్రింద చివరి భాగంలో ఉన్న భూములు దెబ్బ తింటున్నవన్నారు. చిన్న మరుగు కాలువలను చిన్న పంటకాలువను సమతులంకు వస్తుగిస్తే తాన్నైనా దీనిని బాగు చేయిస్తామనీ అన్నారు.

లాయరు వాస్తవ్యులు శ్రీ డి. వెంకటరెడ్డి గోదావరి నల్లమడ డెల్టాలో అంతకంతకూ సాగుబడి భూమి విస్తీర్ణం బాగా పెరిగిపోతున్నా గోదావరిలోని నీటి ప్రమాణం పెరగనందున డెల్టాలో నీటి సరఫరా అంతకంతకు క్లిష్ట సమస్య స్థితికి వస్తోందని అన్నారు.

శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ సంఘం వారికి లిఖిత పూర్వకమైన విజ్ఞప్తిని సమర్పించారు. పశ్చిమ గోదావరి డెల్టాలో అతిక్లిష్టమైన సమస్య ఏలూరు కాలువ అని అన్నారు. ఈ కాలువ మొత్తం నిడివి 40 మైళ్లలో పల్లపు అతి తక్కువగా వుండడం వల్ల, ఈ కాలువలో అతి సులభంగా వోండ్రు పేరుకుపోయి నీటిపారుదల కాటంకం కల్గిస్తోందన్నారు. ఈ కాలువ చివరి భాగంలో 20 వేల ఎకరాలలో బాగుగా ఎదిగిన రెండవ పంట సస్యము చివరకు ఎండిపోతున్నదన్నారు.

ఈ కాలువలోని వాస్కీపుల గుండా సాగు నీరు సరఫరా చేసే అక్రమ పద్ధతి వలన, కాలువలోని సాధారణ నీటిపారుదల తూముల క్రింద ఉన్న భూములకు విపరీత నష్టం కలుగుతున్నదన్నారు.

గోదావరి తూర్పు, మధ్యమ, పశ్చిమడెల్టాల మధ్య గోదావరి నీటి పంపకం విషయంలో ఆయా డెల్టాల క్రింద ఉన్న సాగు విస్తీర్ణాన్ని బట్టి ఏనాడో నిర్ణయింపబడిన దామాషా పంపిణీ పద్ధతి, అక్షరశః పాటించబడాలన్నారు.

ఏలూరు కాలువలో ప్రతి సంవత్సరం రెండుసార్లుగాని, అవసరమైతే మరోసారిగాని నాచును తీయించవలసిందని ఈ నాడు నిర్మాణానికు ప్రస్తుతం కొత్తగా వస్తున్న కలపు నిర్మాణం మందుగు ఉపయోగం వీలగు నేమో నిరాలించవలెనని అన్నారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాబీనీడు మరి కొందరు రైతులు సాక్ష్యం యిచ్చారు.

—:o:—

శాసనసభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు

పరిశీలక సంఘం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26: జీతభత్యాల వ్యవహారంతో సహా రాష్ట్ర శాసన సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను అన్నింటిని గురించి విచారణ చేయడానికి సభాపతి శ్రీ పీడతల రంగారెడ్డి అధ్యక్షతన ఉభయ సభల నుండి పదకొండు మంది సభ్యులు గల సంఘం ఒకటి ఏర్పాటయింది. ఈ సంఘంలో శాసన సభ నుండి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి (ఉపముఖ్యమంత్రి) ఎం. నారాయణరెడ్డి (కాం) నేమాల పల్లి శీకృష్ణ (క) బి. రత్న సభాపతి (స్వ.తె.ప్ర.స.) ఎస్. ఎస్. బన్సాలి (సుజిస్) కె. రంగదాసు పి. ఎస్ పి. హెచ్. పకలుదాసు నాయుడు (ఎ. పి. పి. డి.)

శాసన మండలి నుండి ముక్కీర్ షా(ఉపాధ్యక్షుడు)జాపూడియజ్ఞనారాయణ(జనసంఘ్) శ్రీమతి రాజమణిదేవి (కాం) ఉన్నారు.

ఈ సంఘం నిర్వహణను గురించి సభాపతి శ్రీ రంగారెడ్డి నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయం అనంతరం ప్రకటించారు.

శ్రీ పోనగ్రజ కరరావు(కాం) వేసిన ప్రశ్నకు జవాబిస్తూ గత సమావేశంలో సభ్యుల జీతభత్యాలు మొదలయిన సౌకర్యాలను గురించి సలుపుకు పిర్యాదు చేసిన దృష్ట్యా ఈ సంఘం ఏర్పాటు చేయబడింది అని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ప్రస్తుత సమావేశం ముగిసేలోగా ఈ సంఘం సభ్యుల సౌకర్యాలు మెరుగు పరచడానికి సంబంధించిన కొన్ని నిర్ణయాలు చేస్తుందని అని త్వరగా అమలు జరిగే విధంగా చూడగలమని సభాపతి హామీ యిచ్చారు.

శ్రీ పి. సి. కె. రావు (ఇం) — మంత్రుల జీతాలు వెంటనే పెరుగుం మాత్రం ఈ సంఘం పరిశీలించకూడదు.

ఉ. 5.55 వందేమాతరం 6.35 సంగీతాలాపనం 7.00 ఇన్సైడ్‌గల్ 7.25 సంగీతమంజరి 7.45 శిక్కాళి గోవిందరాజన్ 9.04 చిత్రగానం

మ. 12.04 సుశీలా శ్రీనారాయన్ 12.50 జి. శకుంతల 1.04 స్త్రీలకు 1.30 సుశీలా శ్రీనారాయన్ 2.10 పిల్లలకు

సా. 5.00 ప్రకటనలు 5.04 ఎస్. ఎస్. వైద్యనాథన్ 5.30 కార్మికుల కార్యక్రమము 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 7.25 నాటికై 8.04 నాటిక 8.30 ఎస్. సీతారామన్ 9.15 ఇన్సైడ్సెల్ 9.45 సీరియల్ నాటిక 10.00 విరుంది కేట్టనై 11.04 ప్రసార సమాప్తి.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.05 మ. 12.30 సా. 7.05 ఆంగ్లంలో వార్తలు: ఉ. 7.02. 8.10, 9.02 మ. 2 00. సా. 6.00 రా. 9.00.

బుధవారం జూన్ 28

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యసంగీతం 7.15 నేతి శ్రీరామశర్మ 7.45 వాద్యసంగీతం

మ. 12 05 ఎయిటన్ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.30 మహిళా సమాజం

సా. 5.30 విజయవాడ వలె 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.00 అనగ అనగ 7.15 ఇల్లా పాటిలి 7.30 చిత్రసీమ 7.45 దేవుని హత్య నాటిక 8.15 నేతి శ్రీరామశర్మ 9.15 ఇరుగు పొరుగు ప్రాంతాల సంగీతం 9.45 మళ్ళీ విందాం 10.30 ప్రసారసమాప్తి.

హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లా తేరేనామ్ 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 తరుణతరంగిణి 7.35 ఫిల్మ్‌గానే 8.10 కర్ణాటక సంగీతం 8.25 చిత్రసీమ 9.00 ఫిల్మ్‌గానే

మ. 2.00 కాష్టాతరంగ్ 2.20 ఫిల్మ్‌గానే 2.30 శాస్త్రీయ సంగీత్

సా. 5.30 హిందూస్థానీ సంగీతం5.45 ఫిల్మ్‌గానే 7.05 పాశ్చాత్య సంగీతం 7.20 పల్లెసుట్టు 8.05 కన్నడ కార్యక్రమము 8.35 సుగంధసంగీత్ 9.00 సైరంగ్ 9.30 కాష్టాతరంగ్ 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 ప్రబోధ గేయాలు 7.15 క్లాసికల్ 8.20 హైదరాబాద్‌వలె

మ. 11.45 చిత్రతరంగిణి 12.05 క్లాసికల్ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 నడిచి పంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 మహిళా సమాజం 2.10 చిత్రతరంగిణి 1.30 మహిళా సమాజం 2.10 చిత్రతరంగిణి

సా. 5.30 ఎస్. పి. ఆర్. విటల్‌రావు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 లలిత సంగీతం 6.30 మధుమన్ 6.55 కబుర్లు 7.15 పంటసీమలు 7.40 దేవునిమాట్య నాటిక 8.15 యువభారతి 9.45 సుబద్ధ సంగీతం 10.00 ఎస్. పి. ఆర్. విటల్‌రావు 10.30 ప్రసారసమాప్తి.

మద్రాస్—ఎ

(416.7 మీ)

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 10/1972 కు సవరణ నెం. 2

టెండరు నోటీసు నెం. 11/1972 కు సవరణ నెం. 1

గదగ్—పోలాపూర్ సెక్షన్‌లో కడలి పట్టి—వాండర్ హోల్డ్ స్టేషన్ల మధ్య బగల్‌కోట—తెల్గి రైల్వే లైనును అప్పర్ కృష్ణా డాము ప్రాజెక్టుకు మళ్లింపు :—

పనిపేరు :—(1) కృష్ణానది మీద చెయినేజి, 10,782 మీ. లేదా iii పద్ద వంతెన నెం. 14, 44 × 18.0 మీ. కు అప్రోచింగ్ పనులతో సహా పొండేషను సబ్‌స్ట్రక్చర్ నిర్మాణము.

(2) పశ్చిమకట్టపల్లాన్ని చెయినేజి 14,462 మీ. పద్ద 14 × 18.30 మీ. (60 అ) మరియు 2 × 45.70 మీ. (150 అ) వంతెన నెం. నెం. 17 కు అప్రోచ్‌ఛాంకు, పొండేషన్స్, సబ్ స్ట్రక్చర్ నిర్మాణము.

పై పనులకు టెండర్లు స్వీకరించు గడువు తేది 30—6—1972 మ 15.7.1972 సా: 3 గంటల వరకు పొడిగించబడినది. టెండర్లు 15—7—72 తేది సా: 3—30 గం.కు తెరువ బడును. టెండరు పేపర్లు పోస్టు ద్వారా 7—7—1972 వరకును స్వయంగా, 14—7—1972 సా: 3 గంటల వరకును ఈ ఆఫీసు లోనూ మరియు డివిజనల్ ఇంజినీరు వారి ఆఫీసు (కన్‌స్ట్రక్షన్), అల్మట్టి, దక్షిణ మధ్య రైల్వే, అల్మట్టి వద్దను పొందవచ్చును. ధరావత్తు డబ్బును. 15—7—1972 మ. 2 గంటల లోపు చెల్లించవలెను. ఇతర నిబంధనలలో మార్పు లేదు.

చీఫ్ ఇంజినీర్ (సర్వే & కన్‌స్ట్రక్షన్)
దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్.

ub. 132/72—73

నేడు రాజమండ్రియందు ప్రారంభం

గ్వాలియర్ సూటింగ్
మెల్బుయొక్క బిల్లర డిపో ప్రారంభం
నారాయన్స్ గ్వాలియర్ షో రూమ్
మెయిన్ రోడ్, రాజమండ్రి

మక్కలి ఇంపుగా అలంకరించబడిన మా షోరూమునకు ఒక దళిగా విచ్చేసి
మెరుమిట్లు గొలిపే అందమైన రంగులలో గల
వస్త్రములను మరియు రకరకములైన డిజైనులలో గల
గ్వాలియర్ సూటింగ్
గ్వాలియర్ షర్టింగ్
కోరి యెన్నుకొనుటకై తప్పక రండి
వి గ్వాలియర్ రేయాన్ మిల్స్ మాన్యుఫాక్చరింగ్ (వీవింగ్) కంపెనీ, విద్యానగర్, గ్వాలియర్

మోమూట రకం కాఫీలపై విశ్వాసం డోరవండి!

ఉచితం!
ప్రత్యేక బహుమానములు
ప్రతి సీసాలోనూ (రెండు రూపాయల విలువైన) వెండిపూత పూసిన కాఫీ చెంచా లభిస్తుంది.

స్వైచ్ఛకాఫీమాత్రమే కాఫీలనిఅడగండి

ప్రత్యేక శ్రద్ధ నిస్తుంది
ఇది చిక్కనైన సంతుష్టికరమైన కాఫీ. దక్షిణాదిలోని కాఫీప్రియుల రుచికి అనుగుణ్యంగా ప్రత్యేకంగా తయారుచేయబడినది.
ప్రత్యేక మైన రుచి
చిక్కనైన మంచి కాఫీకి అర్ధ చెంచా పొడి చాలు. మీ కప్పులో నల్లని ఎక్కువ సంతృప్తి నిచ్చే కాఫీ తయారవుతుంది.
ప్రత్యేక మైన వాసన
తాజాగా సువాసన రుచిపోకుండా భద్రపరచటానికి మనదేశంలో రికరి ప్రప్రథమంగా ముందడుగు వేసింది.
తెలికగా తెరవగల ప్లాస్టిక్ మూతతో లోపల "సేఫ్టీ సీలు వున్న" రికరి లభ్యమవుతుంది.
నేడు లభించే సీసాలన్నిటికన్న ఆధునికమైనది.

ధర Rs.2.87 ఇతర పన్నులు అదనం.

కొత్తది! అధికస్ట్రాంగ్
రికరి
ఇన్‌స్టెంట్
ఇది ప్రత్యేక మైనది! ఇది నెస్‌కాఫే వారి తయారు చేసినది

RICORY
INSTANT
HI-STRENGTH
A COFFEE CHICORY BLEND

అస్సాంలో వరదల విలయతాండవం

లక్షలాది మందికి నిరాశయం కోట్ల రూపాయల ఆస్తినష్టం: నౌగాంగ్‌లో ట్రంక్‌రోడ్ మూసివేత

గౌహతి, జూన్ 26 : వారం రోజులుగా అస్సాంలోని నవుగాంగ్, కామరూప్, కచార్ జిల్లాలను సంక్షోభితం చేస్తున్న వరదల తాకిడి నిన్న మరికొన్ని ప్రాంతాలకు తగలడంతో నవుగాంగ్ జిల్లాలో అస్సాం ట్రంక్ రోడ్‌పై రాకపోకలు నిలిపివేయవలసివచ్చింది. బువర్‌ముక్ వద్ద ఒక రైల్వే కాలనీ వరదల్లో మునిగిపోయింది.

వలువురు పిల్లలతో సహా కనీసం 25 మంది నీటిలోమునిగిపోయారని, మరొక వెయ్యి మంది జాడ తెలియడం లేదని అధికారికమైన వార్తలు తెలుపుతున్నాయి. మూడు జిల్లాలలోని రక్షణ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

కొసిలిది వరదలవల్ల జూన్ 21 వ తేదీ రాత్రి నవుగాంగ్ జిల్లాలోని మయూరీగ్రామం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. అక్కడ ఇప్పుడు మన కళ్ళకున్న జాడ లేశం కూడా కనిపించడంలేదు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ శరత్‌చంద్ర సిన్హా నిన్న పడవపై వెళ్లిన నవుగాంగ్‌జిల్లాలోని వరదపీడిత ప్రాంతాలను చూశారు. వలువురు ప్రజలు, పశువులు తరలింపుకోసం ఎదురు చూస్తుండంగా సైక్యులపై వుండడం ఆయన చూశారు.

కామరూప్‌జిల్లా ఉత్తర భాగంలోని బర్‌పేట సబ్‌డివిజన్‌లో వరదలవల్ల నిన్నటికి గడచిన రెండు రోజుల్లో 96 గ్రామాలు కొట్టుకుపోయాయని ఇక్కడ అధికార పూర్వకంగా వార్తలు అందాయి.

లక్షల ఎకరాలు పైగా భూమి నీటిలో మునిగిపోయిందని, ఫలితంగా మూడున్నర లక్షల మందికిపైగా ప్రజలకు దెబ్బతగిలిందని ఆ వార్తలు తెలిపాయి. ఆ సబ్‌డివిజన్‌లో రెండున్నర కోట్ల రూపాయల విలువైన జనుప పంట నాశనమైంది. 166 గ్రామాలు దెబ్బతిన్నాయి.

నౌగాంగ్ జిల్లానుంచి 250 వేల మంది తరలింపు

నవుగాంగ్‌జిల్లాలోని వరద పీడిత ప్రాంతాల నుంచి దాదాపు 2,50,000 మందిని తరలించి సహాయ శిబిరాలకు తీసుకు రావడం జరిగిందని జిల్లా డిప్యూటీకమిషనర్ తెలిపారు.

నిన్నటికి గడచిన మూడు రోజులలో ప్రారంభించిన రక్షణ కార్యకలాపాలు చాలవని మోటార్‌బోట్లు లేవందున అంతగా ఫలప్రదం కావడంలేదని ఒక అధికారి చెప్పారు.

బంగ్లాదేశ్‌లో వరదల భీభత్సం

సిల్హెట్ దిగువ ప్రాంతాలలో వరదల తీవ్రత పెరిగిందని, వరదనీరు మరొక ఏడు పట్టణాలలో చుట్టు ముట్టిందని బంగ్లాదేశ్ వార్తాసంస్థ తెలియజేసింది.

ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్న కుషియారానది నీటిమట్టం యింకా పెరుగుతున్నది. మర్నునది నీటిమట్టం తగ్గుతున్నది.

అగ్నిబాధితుల నిధికై 'మానవుడు దానవుడు'

చిత్రప్రదర్శన ద్వారా రు. 18000 వసూలు

విజయవాడ, జూన్ 26 : విజయవాడ అగ్నిబాధితుల సహాయార్థం ఇటీవల రాత్రి అండర్ కంట్రోల్ థియేటర్‌లో ఉషశ్రీ ప్రొడక్షన్స్ వారి 'మానవుడు దానవుడు' చిత్రం ప్రదర్శించారు. ఈ చిత్రం ప్రత్యేక ప్రదర్శ ద్వారా రు. 18000 వసూలు అయింది. విజయవాడ జిల్లా : పిఠాపురం వారి ఆధ్వర్యాన అగ్నిబాధితుల సహాయార్థం ప్రత్యేక టికెట్లు పెట్టి ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి కాట్రగడ్డ వెంకటలక్ష్మి నమ్మ. నిన్నరాత్రి ప్రదర్శనకు ముందు కృష్ణాజిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి ఎస్. బి. గిరి అధ్యక్షతన సమావేశం ఏర్పాటైంది. ఈ సమావేశంలో అగ్నిబాధితులకు తాము వసూలు చేస్తున్న నిధికి తమ చలనచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేసిన నిర్మాత నిన్నపురెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీమతి కోకా రత్నకుమారి తమ కార్యకలాపాలను వివరించారు. శ్రీమతి వాసిరెడ్డి కాశీరత్నం నివేదిక చదివారు. శ్రీమతి చూటూరు ఉదయం స్వాగతం చెప్పారు. శ్రీమతి సౌమ్యసుందరి వందన సమర్పణ చేశారు. చిత్రానికి సంబంధించి దారులు నవయుగవారు.

బస్సుఛార్జీల పెంపుదల

సోషలిస్టు నాయకుని నిరసన

కర్నూలు, జూన్ 26 : రోడ్డు రవాణా సంస్థ బస్సులలో జూన్ మొదటి తేదీ నుండి ప్రయాణికుల నడ్డి విరగ్గొట్టే బస్సు ఛార్జీలు పెంచడంవల్ల సోషలిస్టు నాయకుడు శ్రీ టి. ఎల్. కె. శర్మ అనుమతి తెలిపారు. హైదరాబాద్‌లో ఎల్. బి. స్టేడియం వద్ద సోషలిస్టు పక్షం నిరసనప్రదర్శన సభను గావించారు. హైదరాబాద్ సిటీబస్సు రేటు పెంచకుండా పల్లెప్రాంతాల బస్సు ఛార్జీలు పెంచడం సమంజసంగా లేదన్నారు. పాత రేటులనే అమలు పరచే విధంగా చూడాలని కోరారు.

ఆరోగ్యంగా వుండేం
సుకుమార దర్శకులు
డా రాయ్
Govt. Regd.
పేక్ స్పెషలిస్
(గుండె రోగానికి రణనివుకులు) సంప్ర
దించేవేళ : 8.8-1, సా.4-9.30
రాయ్ మెడికల్ హాల్
అంగంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ-3
ఫోన్ : 74658

రాముణ్ణి పిల్లాయ్ జాగర్త.. ఇంట్లో కొస్తా జాగర్త
మళ్లీ మళ్లీ పేలితే చెవులు పిండి చేలికిస్తా...

పొటాష్

పొటాష్ మొక్కలలోని రసాయనపు మార్పులకు సూత్రధారి. దీనివల్ల మొక్కలు ఆరోగ్యంగా పెరిగి అధికోత్పత్తి నిస్తాయి.
పొటాష్ ఎక్కువ వేళ్ళను పెంపొందించి, మొక్కల వివిధ భాగాలను దృఢపరుస్తుంది మొక్కలు వడిపోవు.
పొటాష్ మొక్కలలో నీటి వినియోగాన్ని క్రమపరుస్తుంది. పంటలు అనావృష్టి, వేడి, మంచు మొ॥ వాటి బారికి తట్టుకొనగల్గుతాయి.
పొటాష్ మొక్కలకు రోగ నిరోధక శక్తి నిచ్చును.
పొటాష్ మొక్కలలో పోషక పదార్థములను వివిధ భాగములలోనికి త్వరితంగా పంపుతుంది.
పొటాష్‌వల్ల మొక్కలు నత్రజనిని పలవంతముగా ఉపయోగించుకొంటాయి.

పొటాష్
విడివిడిగా
పంటలపై వాడితే
అధిక లాభం

IPSA POTASH ఇండియన్ పొటాష్ లిమిటెడ్ 8/9, తంబు చెట్టి వీధి, మద్రాసు-1.

IPCM-8/71 TEL

తల నొప్పా? అనాసిన్

నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటే అది బలీయమైనది మరియు సురక్షితమైనది.



ఒలింపియన్ ఫుట్ బాల్ ఆటగాడు నెవిల్ డిసౌజా అనాసిన్ వాడకందాడు. 'నేను ఎల్లప్పుడూ అనాసిన్ దగ్గర ఉంచుకుంటాను', అని ఆయన అంటాడు.

బలీయమైనది ఎందువలనంటే ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు జేసే బాధా నివారక పదార్థాలు అనాసిన్ ఎక్కువగా కలిగియున్నది. అందువలననే అనాసిన్ భారతుంది తక్షణ నివారణ కలిగిస్తుంది.

సురక్షితమైనది. ఎందువలనంటే అనాసిన్ డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వంటిది. మీరు దానిని సురక్షితంగా పిల్లలకు గూడా ఇవ్వవచ్చును. అన్ని మందుల విషయంలో వలె, మీ పిల్లలకు దీని పరిమాణ మోతాదు కోసం మీ డాక్టరును సంప్రతించండి.

జలుబు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి, పళ్ళు నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

అనాసిన్
భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి

Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3.
Acting Editor S. Radhakrishna Phone: Vijayawada 75667 & 75226.